ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

5-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 34 పేజీలు: 10+4 వెల: 6.50

పాక్ కొత్త ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం
రామేశ్వరం కెఫే పేలుడుపై ఎన్ఐఏ దర్యాప్తు 5లో



## అమెరికాలో మంచు బీభత్సం

### స్తంభించిన రవాణా

### విద్యుత్ సేవలకు అంతరాయం

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో మంచు బీభత్సం సృష్టిస్తోంది. చలి గాలులు, మంచు తీవ్రతతో ఆ ప్రాంతమంతా పూర్తిగా గడ్డకట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పర్వత ప్రాంతాలు, ప్రధాన నగరాల రహదారులు మంచుతో నిండిపోవడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. విద్యుత్తు సేవలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సియెర్రా నెవాడా పర్వతాల్లో ఆదివారం 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా మంచు కురిసినట్లు అంచనా. మంచు తుపాను కారణంగా నెవాడాలోని ప్రధాన రహదారిని గతవారం మూసివేశారు. పర్వతప్రాంతాల్లో అవలాంచి సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. అధిక గాలులు, మంచు ప్రభావంతో కోల్‌ఫాక్స్, నెవాడా స్టేట్ లైన్ మధ్యనున్న అంతరాష్ట్ర 80ను మూసివేశారు. పర్వత ప్రాంతాల్లో గంటలకు 72 కిలోమీటర్ల వేగంతో చలిగాలులు వీస్తున్నట్లు జాతీయ వాతావరణ సర్వీసు వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సోడా స్ప్రింగ్స్, షుగర్ బౌల్, ఇతర పర్వత పట్టణాల్లో శుక్రవారం రెండు మీటర్ల కంటే ఎక్కువ మంచు కురిసింది. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో యోస్‌మైట్ నేషనల్ పార్క్‌ను మూసేశారు. కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను తగ్గుముఖం పట్టినప్పటికీ, మళ్లీ ఇవి సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ మంచు కారణంగా ఉత్తర కాలిఫోర్నియాలో వేల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# తక్షణమే పంటపరిహారం

### ప్రకృతి వైపరీత్యాలలో నష్టానికి అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ

### గత 57 నెలల్లో 22.85 లక్షల మంది రైతులకు రూ.1976 కోట్లు మంజూరు

### రేపు రూ.1,294 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లింపు: సీఎం జగన్



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మొత్తం తమ ప్రభుత్వ 57 నెలల కాలంలో ఇన్‌పుట్ సబ్సిడి ద్వారా 22.85 లక్షల మంది రైతులకు రూ.1,976 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిని అందించినట్లు వివరించారు.తాజా మరో రెండు రోజుల్లో 11.59 లక్షలమంది రైతులకు2023-24 సీజన్‌లోకరువు, మిచాంగ్ తుఫానుతో దెబ్బతిన్నపంటలకుగాను నష్టపరిహారంగా రూ.1,294. 58కోట్లు పెట్టుబడి రాయితీని అందించనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 34.44లక్షల మంది రైతులకు రూ. 3,271 కోట్లు పంట నష్టపరిహారం అందించినట్లు అవుతుందని వివరించారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల6వ తేదిన ఇవ్వనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, నిధుల కేటాయింపులు, నివేదికలు తదితరాలపై సీఎం జగన్ సంబంధిత అధికార యంత్రాంగంతో తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ తరుణంలో రాష్ట్రం లోను కొన్ని ప్రాంతాలు కరువు భారీన పడ్డాయి.2023-24 రబీ సీజన్ ఆరంభంలో మిచౌంగ్ తుఫానుతో భారీగా కొన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగింది.ఈ రెండు ప్రకృతి విపత్తుల కారణంగా 11.59లక్షల మంది రైతులకు ఆర్థికంగా తీరని నష్టం జరిగింది,వారికి ప్రభుత్వం ఈ తరుణంలోనే నష్టపరిహారం అందిస్తోంది.అధికారుల లెక్కలు నివేదికలను అనుసరించి 11.59లక్షల మంది రైతులకు ఖరీఫ్,రబీల్లో సీజన్‌లో నష్టపరిహారం అందిస్తోంది. రూ.1,294.58కోట్లును ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిగా అందిస్తోంది.ఇదే విషయాన్ని సీఎం జగన్ రైతులకు వివరిస్తూ ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేసాయన్నారు.తమ ప్రభుత్వం రైతుకు అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం అందిస్తోందన్నారు.వర్షాభావంతో గత ఏడాది ఖరీఫ్‌లో 84,95లక్షల ఎకాలకుగాను 63.46లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయినట్లు గుర్తించామన్నారు.కేంద్రమార్గ దర్శకాలను అనుసరించి వర్షపాతం,పంట విస్తీర్ణం,ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జలప్రవాహం, భూగర్భజలాలు,జలాశయాల స్థాయిల ఆధారంగా ఏడు జిల్లాలో 103 మండలాలు కరువుబారిన పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.బెట్ట పరిస్థితుల్లో 14,22,995.5 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువశాతం పంట నష్టపోయినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 6.96లక్షల మంది రైతులకు రూ.847.22 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని లెక్క తేలినట్లు వివరించారు.మిచౌంగ్ తుఫాన్ వలన 22 జిల్లాల్లో 6,65,380 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువ శాతం దెబ్బతిన్నట్లు గుర్తించారు. 4.61లక్షలమంది రైతులకు రూ.442.36 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసారు.ఖరీఫ్ సీజన్‌లో అయిదువేల ఎకరాల్లో పంట నష్టపోయిన 189 మంది రైతులకు రూ.5కోట్లు పరిహారం చెల్లించాలని అంచనావేసారు.మొత్తం 20,93,377లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 11,59,126 మంది రైతులకు రూ.1,294.58 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే ఎక్కువ సాయం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడులేని విధంగా పెట్టుబడి రాయితీని ప్రభుత్వం పెంచింది. వ్యవసాయభూముల్లో మట్టి,ఇసుక మేటలు తొలిగించేందుకు >>2



# టెట్,టిఆర్‌టి పరీక్షల నడుమ 4 వారాల వ్యవధి

### హైకోర్టు ఆదేశం

### పరీక్షల షెడ్యూలు మార్చాలని సూచన

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన టెట్, టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్టీ) నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. పరీక్షల షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ రెండు పరీక్షల మధ్య నాలుగు వారాల సమయం ఉండాలని పేర్కొంది. రాత పరీక్షపై అభ్యంతరాలు స్వీకరణకు సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),ఏపీ టీచర్ నియామక పరీక్ష(ఏపీ టీఆర్టీ)ల మధ్య సముచిత సమయం ఉండే విధంగా షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది.టెట్, ఏపీటీర్టీల మధ్య తగిన సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌నపై గత బుధవారం హైకోర్టులో వాదనలు ముగిస్తాయి,ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వ్ చేసారు.టెట్,టీర్టీల మధ్య సముచిత సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం.పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టును ఆశ్రయించారు.ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ఈ పరీక్షల నిర్వహణకు తాజా నోటిఫికేషన్ జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.టెట్ ముగిసిన తరువాత టీఆర్టీట రాయడానికి సిద్ధమయ్యేందుకు తగిన సమయం లేదని,అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా న్యాయస్థానానికి విన్నవించారు.టెట్‌కు టీఆర్టీ నడుమ కనీసం నాలుగు వారాల సమయం ఉండాలన్నారు.రాత పరీక్ష తరువాత కీ పై అభ్యంతరాలు స్వీకరణకు జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్లు వాదనతో ఏకీభవించిన హైకోర్టు రెండు పరీక్షల నడుమ నాలుగు వారాల సమయం ఉండేలా షెడ్యూల్‌ను నిర్ణయించాలని ఆదేశించింది.

# 'లంచం' విచారణలో ఎంపి, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

### 'సుప్రీం' సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మార్చి 4:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సిబిఐ కేసు నమోదు చేసింది.

ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశంఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ >>2

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

### వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం

### రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం

### అందుకు పక్కా ప్రణాళికలున్నాయి

### పెనుకొండలో జరిగిన 'రా కదలిరా' ముగింపు సభలో చంద్రబాబు



సోమవారం పెనుకొండలో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన ప్రజానీకం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో:** రా కదలి రా కార్యక్రమం కింద రాష్ట్రమంతా పర్యటించాను. పెనుకొండలో జరుగుతున్నది రా కదలి రా ముగింపు సభ. రాష్ట్రంలో ఏ సభకు వెళ్లినా ప్రజల్లో కొటొచ్చినట్లు కనిపిస్తోంది. కార్యకర్తలు, అభిమానులు వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని దించేందుకు సిద్ధంగా ఉన్నారు. జగన్ ఓడిపోవడానికి సిద్ధమని టిడిపి-జనసేన గెలుపు కాయంగా కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే వాలెంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వాలెంటీర్లకు మంచి శిక్షణ ఇచ్చి మంచి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం పని చేయవద్దని చంద్రబాబు ప్రత్యేకంగా వాలెంటీర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కియా కార్ల ఫ్యాక్టరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన టిడిపి చేపట్టిన రా కదలి రా కార్యక్రమం ముగింపు సభ జరిగింది. సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలే రాలేదని సైన్స్ సిటీ పేరుతో వేల ఎకరాలు సేకరించి స్కాములకు పాల్పడేందుకు యత్నించారని, బ్యాంకుల్లో కూడా అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత పరిస్థితులను పరిశీలిస్తే ఎవరి కాలంలో అభివృద్ధి జరిగింది. ఎవరి కాలంలో దోపిడి జరిగిందన్నది తెలుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించాలన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చాను.50వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కియా కార్ల ఫ్యాక్టరీ ద్వారా వచ్చాయి. మీ మీద నమ్మకంతో ఇక్కడ పరిశ్రమలు పెట్టేం >>2

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

### అక్రమ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలి

### సీటూ ఆధ్వర్యంలో మిల్లు వద్ద నిరసన

**శ్రీకాకుళం, మార్చి 4 ప్రభాతవార్త:** నీలం జ్యూట్ మిల్ యాజమాన్యం ఒకపథకం ప్రకారం వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని సీటూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధి రూరల్ మండలం సింగుపురం వద్ద నీలం జ్యూట్ మిల్లు గేటు వద్ద బైఠాయించి యాజమాన్య విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఉదయం 6 గంటలకు పరిశ్రమ గేటు వద్ద లాకౌట్ నోటీసును అందించి మిల్లును మూసివేస్తున్నట్లు ప్రకటించిందని ఈ అక్రమ >>2

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం



సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో 'యనమల' అధ్యక్షతన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు, పలువురు టిడిపి బిసి నేతలు

### నేడు 'జయహో బీసీ' సదస్సు

### ఆచార్య నాగార్జున వర్సిటీ సమీపంలో ఏర్పాట్లు

### సదస్సులో బీసీ డిక్లరేషన్ విడుదల

### హాజరుకానున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల వారి సమగ్రాభివృద్ధికి నేటి తరుణంలో చేపట్టాల్సిన చర్యలతో తెదేపా-జనసేన కూటమి మంగళవారం బిసి డిక్లరేషన్‌ను విడుదల చేయబోతోంది. దీనికోసం 'జయహో బీసీ' సదస్సును ఆచార్యనాగార్జున వర్సిటీ సమీపంలో నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల , టిడిపి బిసి సాధికార కమిటీ ఛైర్మన్ కొల్లు రవీంద్రతోపాటు ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు,కార్యకర్తలుసదసులో పాల్గొంటారు. కాగా మంగళవారం విడుదల చేయనున్న బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు సోమవారం తెదేపా కేంద్రకార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.. దాదాపు3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తెదేపా నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్,దువ్వారపు రామారావు, పంచుమర్తి అనురాధ, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్రయాదవ్, వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు పోతిన మహేష్, బోనబోయిన శ్రీనివాసయాదవ్‌తోపాటు ఇతర నాయకులు, వివిధ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి బలమైన మద్దతుదారులుగా నిలబడ్డారని, వారి ఉన్నతి కోసం తెదేపా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. నేటి తరుణంలో బీసీల సమగ్రాభివృద్ధికోసం చేపట్టాల్సిన నిర్దిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్ ను మంగళవారం నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు విడుదల చేస్తామని తెలిపారు. విస్తృత చర్చలఆధారంగా ఈ డిక్లరేషన్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం >>2

# ఇంకా తేలని పొత్తులు!

### పార్టీపరంగా చర్చలు జరగలేదన్న పురందేశ్వరి

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీపై పార్టీపరంగా ఎటువంటి చర్చలు జరుగలేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించి అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ పార్టీ రాష్ట్ర నాయకులతో పలు అంశాలపై చర్చించారన్నారు. ఇవన్ని నిర్మాణాత్మకంశాలకు సంబంధించినవన్నారు.పార్టీ ఎన్నికల్లో ఎన్ని అసెంబ్లీ, ఎంపీ సీట్లుకు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగిందన్నారు.175 అసెంబ్లీ,26 ఎంపీ సీట్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామన్నారు.బిజెపి నుంచి పోటీ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.పార్లమెంటరీ కమిటీ సమీక్ష చేసి అభ్యర్థులను ఖరారుచేస్తుందని తెలిపారు.తాము సేకరించిన అభిప్రయాల జాబితాను రెండు రోజుల్లో



కేంద్రానికి పంపుతామన్నారు.రాష్ట్రంలో బిజెపి పటిష్టంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ప్రభావం మన రాష్ట్ర ప్రజలపై బలీయంగా ఉందన్నారు.పార్టీ ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.టీడీపీ-జనసేనలతో పొత్తు అంశాన్ని తాము పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ దగ్గర ప్రస్తావించలేదని స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ వరుసగా హ్యాట్రిక్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారన్నారు.

నితిన్ గడ్కరీకి తొలి జాబితాలో దక్కని ఛాన్స్ 5లో



సోమవారం పెనుకొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

>> దుకు ముందుకొచ్చామని అయితే అవసరమైన నీళ్లను ఇవ్వాలని కియా సంస్థ వారు అడిగితే 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి హంద్రీనీవా ద్వారా కియా పరిశ్రమకు నీళ్లు ఇచ్చామని ఆయన తెలియజేశారు. 2029 విజన్‌తో దేశంలోనే నెంబర్ వన్‌గా చేయాలన్న ప్లాన్‌ఉంది. నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగించి గోదావరి నీళ్లను రాయలసీమకు మళ్లిస్తే రాయలసీమ రతనాల సీమ అవుతుందన్నారు. వైసీపీ హయాంలో రాయలసీమలో సాగునీటి ఏం చేశారన్న జగన్ సమాధానం చెప్పగలరా అని చంద్రబాబు ప్రశ్నించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసినట్లు లెక్కలు చెప్పారు. వైసీపీ హయాంలో రాయలసీమకు ఏం పెట్టుబడులు తెచ్చారు. సాగునీటి వరంగా ఏం చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిని బట్టి రాయలసీమ ద్రోహి ఎవరు, ఈ ప్రాంతానికి మేలు చేసిందెవరు అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటర్ వ్యవస్థను కొనసాగిస్తాం. పింఛన్లను కూడా మేము ఇంటింటికే ఇస్తామని టిడిపి అధినేత హామీ ఇచ్చారు. పింఛన్లు ఇంటింటికే ఇస్తున్నామని, వైసీపీ గొప్పలు చెప్పుకుంటోందని, పింఛన్ల ప్రవేశ పెట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

**వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసిందెవరు?:** కడప మాజీ ఎంపి దివంగత వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసింది ఎవరన్నది ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా అని చంద్రబాబునాయుడు సభలో ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్యపై వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మొదట్లో సిబిఐ విచారణ కావాలని, ఆ తర్వాత మళ్లీ వద్దన్నాడని నాటకాలు ఆడుతూ వచ్చాడని ఆయన విమర్శించారు. అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గొలుసు తెస్తాడంట అన్న సామెతను గుర్తు చేస్తూ అమ్మను, చెల్లెని బయటకు నెట్టేశాడని జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. రాయలసీమలో ముఠానాయకులను తెలుగుదేశం హయాంలో అణిచివేశామని, నేను పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేసేందుకు బ్లూప్రింట్ ఉం దని చంద్రబాబు వెల్లడించారు. ఐవిఆర్ సర్వే చేసి పలు సర్వేలు నిర్వహించి మంచి అభ్యర్థులకే టికెట్ ఇచ్చామని, ఇప్పటి వరకు 94 టిడిపి, 5 జనసేన ప్రకటించిందన్నారు. అయితే వైసీపీ ప్రకటించిన అభ్యర్థుల్లో అవినీతి పరులు, ఎర్రచందనంస్మగ్లర్లు ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదే. మీరికొం కష్టపడి పని చేయండి టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లండి మీ భవిష్యత్తు నాది అని టిడిపి అధినేత కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత, జనసేన నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సభలో టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీఎంపి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడపత్రి టిడిపిఅభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి,కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, నాయకులు శ్రీధర్ చౌదరి, గడ్డంసుబ్రహ్మణ్యం,విజయ్‌కుమార్,నరసనాయుడు,వెంకటశివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# తక్షణమే పంటపరిహారం

>> గతంలో హెక్టార్లకు రూ.12వేలు ఇవ్వగా దాన్ని రూ.18వేలు పెంచింది.దెబ్బతిన్న వర్షాధార పంటలకు హెక్టార్‌కు రూ.6800లు చొప్పున ఇస్తున్న పరిహారాన్ని రూ.8500లకు పెంచారు.నీటి పారుదల భూముల్లైతే గతంలో రూ.13,500 చొప్పున చెల్లించిన పరిహారాన్ని రూ.17వేలకు పెంచారు.వరి,వేరు శనగ,పత్తి, చెరకు తదితర పంటలకు గతంలో హెక్టార్‌కు రూ.15 వేల చొప్పున ఇస్తుండగా దాన్ని రూ.17వేలకు పెంచారు.ఉద్యాన పంటలకు రూ.7500 నుంచి రూ.17వేలకు పెంచారు.మామిడి, నిమ్మజాతి తోటలకు రూ.20వేల నుంచి రూ.22,500లు చొప్పున మల్బరీకి రూ.4800 నుంచి రూ.6వేలకు పెంచి ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ప్రభుత్వంపై భారంపడినప్పటికి కష్టాల్లో ఉన్న రైతులకు ఎంత చేసినా తక్కువే అనే ఉద్దేశంతో పెట్టుబడి రాయితీని మరీ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పీఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తున్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అందిస్తున్న రూ.215.98కోట్లతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 కోట్లు అని సీఎం జగన్ తెలిపారు.రైతులకు రుణాలందించే దిశలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందన్నారు.మొత్తంగా వివిధ పథకాలు కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84వ567 కోట్లు అందించిందని వివరించారు.రైతుల కోసం అనేక సదుపాయాలు అందు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు.వ్యవసాయం,వ్యవసాయ ఆధారిత రంగాల్లో మనం అనుసరిస్తూ అనేక పథకాలు అమలు చేసి మన్నారు. వ్యవసాయసంబంధిత సలహాలు, సూచనలు,ఫిర్యాదులకు 155251ని ఏర్పాటు చేసామన్నారు.వ్యవసాయ రంగంలోంతులు రాష్ట్రానికి వెన్నెముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు.ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లెయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు.ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తి లో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంవేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వలే మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు.2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75శాతం వాటాతో ఆక్వా వాబ్ ఆఫ్ ఇండాయి రైతుల ప్రయోజనంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఉద్యాన పంటల సాగులో మనం ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఆహారశుద్ధి కేంద్రాలు అమలు చేస్తున్నామన్నారు.రైతుల విషయంలో మన ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలను చేస్తుందన్నారు.

# విజయ్‌కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందులలో ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న తెలుగు యువత నాయకుడు అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతనిపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో అతన్ని వేధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే పోలీసులతో వేధింపులకు గురిచేయటం వైకాపా ప్రభుత్వానికి సర్వసాధారణమైపోయిందన్నారు.. తెగించి ప్రభుత్వాన్ని నిలదీసిన వారిపై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికలు అయ్యేలోపు ఇంకా ఎంతోమందిపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధిస్తారని, కార్యకర్తలెవ్వరూ భయపడకండిఅని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# మినహాయింపు లేదు

>> నేతృత్వంలోని ఐదుగురు సభ్యులధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉటుందని పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివి ఉన్న మైనార్టీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటువేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉంది. అయితే కొందరు సొమ్ములు తీసుకుని ప్రభుత్వానికి ఓటువేసారన్న అభియోగాలపై జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రతినిధులు శిబుసోరెన్,సీతాసోరెన్ మరికొందరిపై సిబిఐ కేసులునమోదుచేసింది. 1998లో ఈకేసులో ఐదుగురుసభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పుఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపిఎంఎల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది.

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

>> లాకౌట్‌ను వ్యతిరేకిస్తూ ఒక్కసారిగా కార్మికులంతా మిల్లు గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. లాకౌట్ ఎత్తి వేయాలని కార్మికులందరికీ పని కల్పించాలని యాజమాన్య దుర్మార్గ విధానాలు కార్మిక వ్యతిరేక చర్యలు విడనాడాలని నినాదాలు చేశారు. గత 35 సంవత్సరాలుగా మిల్లులో పని చేస్తున్న కార్మికులకు కనీసం మాటమాత్రంగా కూడా ప్రకటించకుండా కార్మికులతో కనీసం చర్చించకుండా ముందు సమాచారం ఇవ్వకుండా డ్యూటీలకు హాజరయ్యే కార్మికులను లాకౌట్ నోటీసుతో యాజమాన్యం విధులకు హాజరు కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని మిల్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో నీలం జ్యూట్ మిల్లు యాజమాన్యం కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జించి ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా మిల్లును అక్రమంగా లాకౌట్ ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానంపై జిల్లా కలెక్టర్ కార్మికశాఖ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులతో యాజమాన్యం చర్చించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి యధావిధిగా నీలం జ్యూట్ మిల్లును తెరిపించి కార్మికులందరికీ పని కల్పించాలని నీలంజ్యూట్ మిల్లు యాజమాన్యం మిల్లులో సాధారణ పరిస్థితులు కల్పించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ గ్రీవెన్స్‌కు హాజరై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.యాజమాన్యం విధించి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటూ నాయకులు అల్లు సత్యన్నారాయణ, పట్టణ నాయకులు ఆర్.ప్రకాష్, నీలం జ్యూట్ మిల్లు కార్మికసంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సూరిబాబు, దంత అప్పలచారి, ఆర్.అప్పన్న, ఎస్.శిమ్మయ్య, వాసు, రాము, అప్పన్న, రాజు, చిన్నారావు తదితరులు ఉన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 936813
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
14556 19278 27047 27904 53099
55349 58707 61334 66100 93853
4th Prize Rs.200/-
0195 1427 2314 3712 3934 4615 5731
6202 8971 9364
5th Prize Rs.100/-
0893 1803 3070 3118 3855 4157 7270
7277 8717 9703
6th Prize Rs.50/-
0236 1590 3375 4599 6242 7585 8696
0263 1678 3416 4716 6276 7621 9214
0327 1736 3473 4730 6380 7677 9239
0443 1754 3492 5102 6405 7725 9275
0495 1872 3543 5147 6419 7768 9482
0656 1970 3560 5283 6448 7826 9597
0876 2011 3729 5375 6555 7912 9665
0894 2030 4029 5438 6557 7959 9952
1102 2169 4080 5647 6648 8015 9965
1105 2453 4100 5681 6651 8040 9993
1211 2464 4126 5694 6935 8101
1270 2640 4353 5783 7430 8107
1354 2776 4410 5827 7434 8283
1534 2811 4551 6039 7520 8633
1560 3056 4588 6209 7540 8665

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 328738
2nd Prize Rs.7000/- 35944
3rd Prize Rs.3500/-
14121 21775 23522 25369 38043
39354 76883 84581 96009 99281
4th Prize Rs.200/-
1809 2653 3152 3425 3733 4888 7168
8050 8181 9498
5th Prize Rs.100/-
0894 1240 1876 2673 2895 3177 3810
5042 5180 9179
6th Prize Rs.50/-
0147 1571 3079 4444 6261 7229 8767
0150 1831 3102 4445 6289 7324 8772
0152 1868 3147 4462 6378 7411 9057
0234 1905 3244 4663 6463 7483 9290
0446 2167 3322 4724 6496 7503 9398
0594 2285 3555 4909 6539 7555 9403
0606 2320 3644 5017 6618 7801 9410
0723 2415 3649 5043 6730 7867 9456
0724 2480 3693 5101 6734 7883 9729
0843 2513 3703 5300 6859 8046 9990
0941 2545 3716 5326 6865 8414
0945 2746 3903 5504 6880 8435
1016 2778 4228 5526 6966 8604
1041 2907 4341 5903 6978 8646
1158 3055 4414 6017 7051 8651

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 699500
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
01387 24322 32634 38083 39735
54354 74453 77787 88469 89077
4th Prize Rs.200/-
0818 0839 0941 3099 4775 5195 5999
6209 6672 7392
5th Prize Rs.100/-
0373 0768 0835 2881 4580 5504 7343
7423 8552 8611
6th Prize Rs.50/-
0140 1885 3553 5086 7311 8416 9173
0268 1921 3708 5140 7368 8465 9210
0537 2011 3731 5239 7437 8503 9267
0564 2335 3810 5335 7459 8504 9295
0701 2341 3835 5464 7495 8521 9438
0902 2380 4061 5480 7614 8564 9474
0911 2574 4269 5570 7626 8599 9580
0957 2581 4327 5745 7805 8632 9621
0978 2688 4643 5850 7870 8698 9653
0979 2749 4810 6465 8009 8817 9787
1358 2886 4896 6492 8035 8839
1452 2908 4904 6594 8233 8931
1506 3219 4957 6668 8260 9076
1562 3432 4959 6967 8321 9118
1732 3473 4985 7140 8350 9157

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 471999
2nd Prize Rs.7000/- 68742
3rd Prize Rs.3500/-
23185 27524 29163 30686 31266
32102 41739 50234 70074 74424
4th Prize Rs.200/-
0552 0891 4280 4589 4621 6886 7355
7653 9373 9964
5th Prize Rs.100/-
2553 3738 4133 5091 5893 6378 6555
7620 7760 9161
6th Prize Rs.50/-
0292 1402 3147 4453 6199 7884 9225
0470 1486 3212 4648 6320 8056 9285
0586 1521 3292 4760 6612 8070 9294
0698 1532 3415 4766 6635 8139 9407
0722 1804 3434 4809 7137 8173 9435
0751 1831 3456 5018 7196 8311 9506
0871 1837 3500 5457 7286 8387 9582
0973 1953 3594 5476 7395 8407 9649
0980 2530 3599 5565 7456 8547 9701
1049 2604 3802 5613 7465 8623 9912
1087 2947 3812 5847 7603 8937
1164 2991 3921 5927 7639 8953
1303 3100 4014 6060 7677 9041
1322 3118 4156 6097 7685 9107
1324 3146 4274 6190 7728 9152

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 126191
2nd Prize Rs.7000/- 09894
3rd Prize Rs.3500/-
02343 11311 17024 47558 54462
56241 64759 73460 76548 82719
4th Prize Rs.200/-
1111 1283 1563 1572 2039 2317 3323
4000 9292 9577
5th Prize Rs.100/-
0660 3316 3510 4620 5129 5178 5823
6642 6789 6811
6th Prize Rs.50/-
0459 2086 3194 4463 6133 7284 8704
0519 2214 3483 4586 6193 7578 8723
0670 2326 3634 4635 6341 7720 9167
0701 2355 3758 4687 6527 7729 9229
0727 2560 3812 4693 6595 7747 9312
0799 2651 3878 4694 6730 7782 9363
0922 2775 3893 4999 6775 7846 9513
0952 2794 3905 5006 6822 7976 9565
1016 2859 3910 5141 6953 7975 9833
1037 2947 3995 5233 7032 8013 9851
1162 3071 4007 5260 7050 8078
1299 3120 4049 5304 7078 8130
1715 3126 4156 5584 7138 8369
1931 3174 4398 5756 7188 8601
2014 3177 4433 6014 7255 8667

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 16233
3rd Prize Rs.3500/-
16669 17565 18529 34894 37572
41087 44478 54027 87348 98814
4th Prize Rs.200/-
0135 0152 0750 1516 3765 4078 4691
5156 5328 9148
5th Prize Rs.100/-
0782 2540 3678 7300 7622 8016 8229
8304 9692 9992
6th Prize Rs.50/-
0187 1291 3247 4306 5855 7110 9014
0302 1417 3254 4335 5965 7314 9150
0483 1552 3379 4466 5978 7467 9209
0742 1744 3428 4470 6038 7871 9247
0755 1842 3436 4602 6050 8040 9399
0867 1902 3438 4614 6119 8121 9450
0959 2233 3778 4631 6253 8282 9577
1004 2484 3832 5107 6282 8389 9769
1006 2491 3894 5115 6341 8473 9814
1024 2646 3965 5183 6353 8492 9906
1033 2801 4093 5425 6390 8530
1118 2803 4119 5470 6463 8693
1210 3135 4173 5650 6583 8763
1232 3188 4195 5679 6867 8841
1251 3226 4246 5818 7048 8975

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 786290
2nd Prize Rs.7000/- 66822
3rd Prize Rs.3500/-
04227 17954 48615 54341 61632
69350 71551 77921 89302 99169
4th Prize Rs.200/-
0812 1969 3592 3894 4994 7237 7958
8376 8975 9462
5th Prize Rs.100/-
0307 1282 2239 2581 3779 4713 4979
5948 8418 9352
6th Prize Rs.50/-
0038 1858 3648 4651 6146 7506 8921
0124 1942 3688 4797 6149 7628 8976
0356 1998 3723 4931 6194 7786 9059
0453 2306 3794 5032 6235 7810 9076
0701 2341 3835 5205 6415 7813 9207
0509 2445 3833 5396 6341 8014 9354
0701 2567 3997 5462 6444 8146 9629
0738 2820 4147 5464 6470 8283 9643
1026 2958 4193 5496 6549 8297 9671
1119 3008 4217 5583 6569 8385 9935
1183 3068 4252 5762 6592 8410
1252 3149 4303 5797 6761 8601
1637 3305 4443 5808 6997 8659
1726 3425 4491 5926 7350 8670
1795 3515 4537 5950 7450 8864

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 564436
2nd Prize Rs.7000/- 30454
3rd Prize Rs.3500/-
04489 14581 14890 25990 39448
55091 64955 67782 70900 90220
4th Prize Rs.200/-
0139 0332 0691 2284 3042 3175 4541
7183 8369 8475
5th Prize Rs.100/-
0248 0558 0862 1171 3262 3586 5186
8367 8691 9443
6th Prize Rs.50/-
0011 1335 3021 4364 5795 6729 8812
0025 1429 3058 4425 5867 6939 8856
0390 1617 3123 4449 5923 7252 8873
0465 1807 3253 4458 6041 7434 8962
0473 2313 3800 5284 6278 7937 9267
0492 1981 3481 4650 6151 7540 9314
0636 2123 3596 4712 6225 7767 9462
0819 2237 3638 4766 6229 8007 9582
0889 2403 3776 4829 6230 8047 9845
1002 2471 3794 4962 6243 8194 9955
1055 2742 4071 5164 6533 8566
1169 2862 4080 5291 6558 8734
1195 2902 4257 5343 6585 8774
1250 3044 4301 5365 6603 8976
1314 3008 4268 5592 6628 8811

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 837287
2nd Prize Rs.7000/- 24558
3rd Prize Rs.3500/-
08553 17935 26269 37160 37988
69007 83025 86573 94129 95526
4th Prize Rs.200/-
0014 0971 3440 3520 4631 6985 7092
8079 9314 9528
5th Prize Rs.100/-
0986 2368 2843 5647 5705 6329 6847
7240 9529 9892
6th Prize Rs.50/-
0056 2011 3370 5598 7000 8398 9618
0099 2066 3423 5666 7021 8493 9638
0152 2067 3621 5747 7109 8586 9704
0178 2268 3697 5847 7200 8745 9730
0311 2392 3884 5948 7201 8895 9794
0418 2410 4270 6108 7220 8910 9817
0546 2491 4336 6218 7277 8946 9872
0607 2521 4339 6234 7371 9093 9917
0915 2548 4609 6236 7424 9107 9934
1117 2602 4778 6351 7483 9189 9958
1140 2750 4791 6418 7713 9219
1368 2810 4806 6455 7949 9268
1646 2840 5401 6564 8034 9483
1947 2979 5410 6810 8052 9534
1950 3227 5440 6920 8188 9554

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 247545
2nd Prize Rs.7000/- 65186
3rd Prize Rs.3500/-
13514 14961 19903 41924 54403
34687 55614 80007 82873 94938
4th Prize Rs.200/-
0369 2719 3307 3314 4119 4378 5601
7228 7906 9534
5th Prize Rs.100/-
0312 0614 1047 1743 2932 3464 5181
6232 6631 9110
6th Prize Rs.50/-
0229 1371 2630 3924 5426 7355 8886
0268 1613 2699 3954 5447 7498 8965
0335 1641 2778 4331 5745 7538 8982
0371 1662 2876 4372 6003 7758 9269
0409 1772 2900 4590 6030 7769 9520
0479 1800 2981 4764 6078 7865 9584
0571 1859 2986 4802 6234 8068 9673
0693 1908 3172 4893 6433 8244 9753
0835 2000 3383 5021 6473 8307 9875
1053 2126 3490 5207 6585 8349 9904
1057 2260 3509 5270 6692 8369
1115 2297 3544 5272 7080 8406
1283 2327 3820 5287 7174 8639
1299 2365 3842 5290 7198 8842
1336 2518 3888 5327 7243 8867

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 598659
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
19346 19748 21225 32139 32670
43701 54390 65219 65453 76716
4th Prize Rs.200/-
0045 0177 0330 2726 3750 4148 5493
6519 6681 9539
5th Prize Rs.100/-
0775 1769 3004 3050 4893 5586 7347
7698 8256 8282
6th Prize Rs.50/-
0010 1484 2936 4430 6209 7771 9650
0064 1881 2998 4437 6344 7811 9670
0158 1972 3036 4519 6449 7846 9681
0168 2011 3136 4765 6529 7867 9687
0401 2018 3507 4869 6561 7873 9729
0433 2117 3542 4942 6712 7949 9784
0516 2154 3869 4955 6879 8423 9792
0562 2199 3969 5041 6949 8734 9814
0576 2376 4021 5083 6955 8775 9840
0661 2387 4196 5206 7063 8964 9857
0731 2454 4281 5266 7126 8989
0993 2550 4286 5459 7165 9217
1021 2761 4335 5968 7273 9274
1152 2805 4309 6236 7322 9585
1221 2910 4420 6119 7391 9649

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 153302
2nd Prize Rs.7000/- 53137
3rd Prize Rs.3500/-
18269 18932 29262 31621 42603
53715 64104 75723 86466 97439
4th Prize Rs.200/-
2039 3898 4188 4725 5222 5757 7222
7764 8325 8510
5th Prize Rs.100/-
1112 1117 1200 4896 5256 5323 5827
6919 7498 7578
6th Prize Rs.50/-
0031 2095 3832 5051 6437 7507 9111
0059 2312 3863 5146 6543 7685 9148
0286 2370 3915 5250 6598 7701 9256
0291 2390 3949 5276 6626 8034 9277
0629 2623 4067 5298 6734 8077 9333
0670 2744 4235 5374 6755 8112 9435
0749 2804 4377 5523 6815 8219 9564
0996 3228 4566 5479 6973 8301 9591
1198 3292 4594 5569 7005 8372 9926
1261 3472 4635 5663 7009 8502 9979
1546 3522 4700 5773 7045 8527
1613 3607 4788 5965 7047 8835
1635 3695 4815 6260 7103 8836
1677 3736 4834 6276 7119 8915
1967 3809 5007 6433 7302 9107

# సంక్షేమ పథకాల అమలుతో ఏపీకి అప్పులు: కాగ్!

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ఏపీ అప్పులు అయిందన్న విషయాన్ని కాగ్ నివేదిక మరో సారి వెల్లడిచేసింది.సంక్షేమ పథకాల కోసం సీఎం జగన్ రూ.వేల కోట్లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారని,దీని వలన ఆర్ధికంగా ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నట్లు కాగ్ నివేదికలో పేర్కోంది. సంక్షేమ పథకాలుకు సీఎం జగన్ ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు డబ్బు వేస్తున్నప్పటికి అప్పులు తెచ్చి వేస్తున్నారంటున్నారు.సంక్షేమ పథకాలు అభివృద్ధికి చేస్తున్నా ఖర్చులు రాష్ట్ర ఆదాయం, కేంద్రంగ్రాంట్లు సరిపోకవచ్చునని కాగ్ అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆయా పథకాల అమలు కోసం కేంద్రంతో పాటు ఇతర సంస్థల నుంచి ప్రభుత్వం ప్రతి నెలా అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్పష్టం చేసింది.2022-23 మధ్య ఓడి( ఓవర్ డ్రాఫ్ట్) కింద ఏపీ ప్రభుత్వం రూ.57,066 కోట్లు అప్పులు తీసుకుందని తన నివేదికలో కాగ్ వెల్లడించింది.కాగ్ ఏపీ సంక్షేమ పథకాలు అమలు కారణంగానే అప్పులు చేస్తోందనే అభిప్రాయాన్ని కాగ్ వ్యక్తం చేసింది.ఈ క్రమంలో జగన్ సంక్షేమ పథకాలుఅమలు కారణంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటుందని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తూ వస్తున్నాయి.ఈ క్రమంలో కాగ్ నివేదికను వారుప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విరుచుకుని పడు తున్నారు. అయితే కాగ్ నివేదికంశాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు.

# హైతీలో అత్యవసర పరిస్థితి విధింపు!

**పోర్ట్ ఔ ప్రిన్స్,మార్చి4:** హైతీలో సాయుధ ముఠాలు చెలరేగిపోయాయి. వారిని అదుపు చేయడం కోసం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. కరెనియన్ దేశమైన హైతీలో 72 గంటలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. రాత్రివేళల్లో కర్ఫ్యూ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పోర్ట్ ఔ ప్రిన్స్ జైలు నుంచి నిన్న వేలసంఖ్యలో కరడు గట్టిన నేరగాళ్లు పారిపోయారు. ఇప్పటి వరకు అక్కడ జరిగిన ఘర్షణల్లో 12 మంది మృతి చెందగా 4,000 మంది ఖైదీలు ఉడాయించారు. వీరిని గుర్తించి అదుపులోకి తీసుకోవడానికే ఈ చర్యలు చేపట్టారు. 2021లో దేశధ్యక్షుడు జువెనల్ మోయిసె హంతకులు కూడా ఇదే జైలులో ఉన్నారు. వారు తప్పించుకొన్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.ప్రధాని హెన్రీ రాజీనామా చేయాల్సిందేని అక్కడి సాయుధ మూలక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.స్థానిక గ్రూపులను సమన్వయం చేసు కొంటూ బార్బెక్యూ అనే నేరగాడు ఈదాడులు చేపట్టాడు.ప్రస్తుతంఆ గ్రూపులురాజధానిని 80 శాతంతమ ఆధీనంలోకి తీసుకొన్నాయి.

## వారం - వర్జ్యం

తేది: 05-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
నవమి ఉ 8:05 , మూల సా 3:59
వ,తె 01:08 -2:39, దు:ఉ 08:54 - 09:41
2) రా 11:07-11:54,
శుభసమయం – లేదు
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం

>> జరగనున్న 'జయహో బీసీ'సదస్సును విజయవంతం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**బీసిలకు న్యాయం జరగాలి: 'యనమల'**

తెదేపాసీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ, సమాజంలో బీసీల స్థానం, నేటితరుణంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు.. భారత రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన సామాజిక న్యాయం ఇంకా పూర్తిస్థాయిలో వారికి అందించాల్సి ఉందని అన్నారు నేటి టెక్నాలజీ యుగంలో ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడే బీసీలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటికి తగు పరిష్కారాలు చూపించాలని ఆయన అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం రాజకీయ సాధికారత, అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పరిపుష్టి వీలైనంత త్వరలో తగుస్థాయిలో కల్పించాలని రామకృష్ణుడు అన్నారు. దేశంలో అమలులో ఉన్న ఆర్థిక విధానాలతో అసమానతలు పెరుగుతున్నాయి, దీనివలన బీసీలు ఎక్కువగా నష్టపోతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.. పెరుగుతున్న అవసరాన్ని వివరించారు. వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక స్థితిగతులను ప్రాధాన్యతాక్రమంలోవీలైనంత త్వరలో మెరుగుపరచాలని, అపుడే వారు రాజకీయాల్లో మరింత క్రియాశీలకం కాగలరని అన్నారు.. టెక్నాలజీ విస్తరణతో సంప్రదాయ చేతివృత్తులవారు ఉపాధి కోల్పోతున్నారని, దీనికి గతు పరిష్కార మార్గాలు కనుగొనాలని ఆయన సూచించారు.

**వివరణాత్మక 'బీసీ డిక్లరేషన్':**

పలు కులాలతో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి సమగ్ర ప్రగతి కోసం దారులు చూపే బీసీ డిక్లరేషన్ సుదీర్ఘంగా ఉండవచ్చని యనమల తెలిపారు.. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం రానున్న ఎన్నికల తర్వాత ఏర్పడనున్న తెదేపా–జనసేన కూటమి చేపట్టే సమగ్రచర్యల వివరాలు అందులో ఉంటాయని తెలిపారు.

**బీసీ కులగణన అత్యవసరం:**

1931లో బ్రిటీషు పాలకులు దేశంలోమొదటి జనగణనను చేపట్టినా, స్వాతంత్ర్యానంతరం బీసీల కులగణన కోసం పలు డిమాండ్లు వచ్చినా కొన్ని కారణాలతో అది జరగలేదని, ఇపుడు జరగాల్సిన తరుణం వచ్చిందని అన్నారు. ఈ అంశానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తుందని యనమల పేర్కొన్నారు.

**బీసీలకు జగన్‌రెడ్డి మోసం:**

వైకాపా సిఎం జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అన్నివిధాలుగా నష్టపోయారంటూ, బీసీ రిజర్వేషన్ల పట్ల జగన్‌రెరడ్డి వైఖరిని యనమల ఎత్తిచూపారు.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 24 శాతం నుంచి అప్పట్లో సిఎం చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచగా, దాన్ని జగన్‌రెడ్డి 24శాతానికి కుదించి బీసీల రాజకీయ సాధికారతకు తూట్లు పొడిచారని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు అన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా సవరించేందుకు జగన్‌రెడ్డి చర్యలు చేపట్టలేదని ఎత్తిచూపారు.

**బీసీ డిక్లరేషన్ అంశాలు ఇవి:**

మంగళవారం విడుదల కానున్న బీసీ డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేపట్టాల్సిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అమలుచేయాల్సిన నిర్ణయాలు, వివిధ బీసీ కులాలవారీగా అందించాల్సిన మద్దతుకు సంబంధించిన వివరాలు ఉంటాయని తెదేపా బీసీ సాధికారత కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రస్తుతం రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో బీసలు ఎదుర్కొంటునన సమస్యలు, కులాలవారీగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు సంబంధించి విస్తృత చర్చ జరిగింది.. వీటి ఆధారంగా రూపొందించబడి మంగళవారం విడుదల కానున్న 'బీసీ డిక్లరేషన్' రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారికి సమగ్ర వికాసం దిశలో కొత్త అధ్యాయానికి తెరతీస్తుందని సదస్సులో పాల్గొన్న నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వార్తాఫలం

**మేషం**:అనుకున్న కార్యక్రమంలో పురోగతి సాధిస్తారు . పోటీ పరీక్షలో విజయం .

**వృషభ**:ముఖ్యమైన పనులు ప్రయాసమీద పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం**:ప్రయోజనకరమైన పనులు సాఫీగా సాగుతాయి.ఆర్థిక సహాయం చేస్తారు .

**కర్కాటకం**: దూరపు బంధువులను చేరా తీస్తారు. గోశాలలో గరిక దానం చేయండి.

**సింహం**: వాక్ చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు . ఋణ వత్తిడి పెరుగుతుంది.

**కన్య**: శారీరిక శ్రమ పెరుగుతుంది . స్వల్పమైన అనారోగ్యం .

**తుల** : మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారు బంగపడతారు . ధన లాభం.

**వృశ్చికం**:ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి . వస్త్ర లాభం.

**ధనుస్సు**: లాటరి, చిట్లకు దూరంగా ఉండటం మంచిది. ఇల్లు మారతారు .

**మకరం** :మీకు సంబంధం లేని సమస్యలో చిక్కుకుంటారు. అప్పు తీసుకోవద్దు.

**కుంభం**:కొంత మందిని చేరదిస్తారు. శుభ వార్త వింటారు .

**మీనం** :ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల్, హైదరాబాద్

# అంగరంగవైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణం

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం స్వామి ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణం సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు విశేష సంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు ప్రయత్నించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరుగుతాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పట్టణంలో పంచమూర్తుల ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో భోళాశంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడు సోమా స్కంద మూర్తిగా (గంగాదేవి సమేతుడై) దేవేరి పార్వతి దేవి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుగా పురప్రదర్శన జరిపిన తరువాత ఆలయంలో స్వామి వారి గర్భగుడి ఎదురుగా పంచమూర్తుల్ని నాలుగుదిక్కుల్లో ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమటి ఉత్తరాభిముఖులై ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానాచార్యులు ఎస్ఎంకె స్వామినాథన్, ఎస్ఎంకె అచ్చితా గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు, కలశాల్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్థంభంపై భక్తులు సమర్పించిన చీరల్ని అధిరోహించారు. ఈ ఏడాది మూడువేలకు పైగా చీరల్ని భక్తులు సమర్పించారు. ధ్వజా రోహణం కార్యక్ర మాల్లో ఆలయ ఇఇ వి.యస్ నాగేశ్వరరావు దంపతులు, బోర్డు మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డెప్యూటీ ఇఒ ఏకాంబరం, ఎసి మల్లి కార్జున్ ప్రసాద్, ఆలయ ఎఇఒలు ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, విజయసారధి, నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఆర్చకులు వేదపండితులకు ఆలయ మర్యాదలతో 16మూరల పంచెలను అందించారు. ధ్వజా రోహణకు పట్టణానికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఇ నూకారత్నం డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, సతీ ష్‌మాలిక్‌లు పర్య వేక్షించారు.

**పట్టణంలో స్వామి అమ్మ వార్ల ఊరేగింపు:** శ్రీకా ళహస్తీ శ్వరాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మో త్సవా ల్లో శివయ్య మొదటి పూ జలు తన భక్తుడు భక్త కన్నప్పకు అం దించి రెండవ పూజలను తాను అందు కు న్నా రు. ఈ సందర్భంగా స్వామి ధ్వజారోహణం తరువాత పంచమూర్తుల్ని పట్టణం ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమాల్ని టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం పర్య వేక్షించారు. ఉత్సవాల ముందు సంప్రదాయ నృత్యాలు కోలాటాలు భక్తుల్ని ఆకట్టు కుంటున్నాయి.



శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ దృశ్యం

# వెబ్‌సైట్‌లో టెన్త్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టిక్కెట్లును పరీక్షల నిర్వాహణ విభాగం వెబ్‌సెట్‌లో అందుబాటులో ఉంచారు. సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్దులే నేరుగా డౌన్‌లౌడ్ చేసుకోనే అవకాశాన్ని కల్పించారు. పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసు కొనేందుకు విద్యార్ది పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఇ. ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో)అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్దులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపీ ఎస్ ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్‌లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారి దేవానంద్‌రెడ్డి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,232,092 మంది రెగ్యూలర్ విద్యార్దులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారు. వీరిలో 3,17చ939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలున్నారు. గత ఏడాది టెన్ తప్పి మళ్ళీ రాసున్న వారు 1,02,528 మంది రెగ్యూలర్ పరీక్షలు రాయనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తంగా 7,25,620మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

# తిరుమల సమాచారం



## కల్యాణ వెంకన్నకు తిరుమలేశుని లక్ష్మీకాసుల హారం

### - శోభాయాత్రగా భక్తితో సమర్పణ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు లక్ష్మీకాసులహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. తిరుమల శ్రీవేంకటేశ్వరునికి లక్ష్మీకాసుల హారం ఎంతో విలువైనది...విశిష్టమైంది. ఈ లక్ష్మీకాసుల హారం స్వామివారికి ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి గరుడ వాహనసేవలో అలంకరింపజేస్తారు. ఈ హారాన్ని టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల్లోనూ గరుడసేవ రోజు స్వామివారికి అలంకరింపజేయడం ఆనవాయితీ. సోమవారం రాత్రి శ్రీనివాసమంగాపురంలో జరిగిన గరుడసేవలో కల్యాణవెంకన్నకు లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో అత్యంత భక్తిశ్రద్ధలతో తీసుకెళ్ళారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ పేష్కార్ శ్రీహరి తిరుమల ఆలయం నుండి ఈ లక్ష్మీకాసుల హారాన్ని తిరుపతికి చేర్చారు. ఇక్కడ నుండి ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ చెంగల్‌రాయలు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు శ్రీనివాస మంగాపురం తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి



**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు, కర్నాకటవాసులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు కర్నాటక మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.లక్ష విలువైన ఫోన్ తిరిగిచ్చేసిన టిటిడి సిబ్బంది నిజాయితీ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానంతరం అన్నప్రసాదం స్వీకరించిన హర్యానారాష్ట్ర భక్తులు హడావిడిలో వారి చేతిలోని విలువైన సెల్‌ఫోన్‌ను మరచి పోయారు. అన్నప్రసాదం స్వీకరించిన తరువాత వెలుపలకు వెళ్ళడంతో అక్కడే ఉన్న సిబ్బంది పి.వెంకటరమణ 1.20లక్షలు విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తించారు. వెంటనే ప్రసాం సాధనం ద్వారా సమాచారం అందించి భక్తులకు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు.



# పిల్లల కోసం 'భారత రాజ్యాంగ ప్రవేశిక'

## ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు ప్రచు రించిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస్తకాన్ని సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతపై బాలబలికల్లో అవగాహన కల్పించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రచురించగా దానిని ఎంఎల్సి లక్ష్మణరావు ఆద్వర్యంలో తిరిగి ప్రచురించగా దానిని సిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి లక్ష్మణరావుని ప్రత్యేకంగా సిఎస్ అభినందించారు. సిఎస్ మాట్లాడుతూ విద్యార్దులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పొందు పరిచిన పలు ముఖ్యంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారన్నారు. మన రాజ్యాంగ ప్రవేశికలో పౌరులందరికి సాంఘిక, ఆర్దిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనల్లోను, భావప్రకటనల్లోను, విశ్వాసంలోను, నమ్మకంలోను, ఆరాధనల్లోను, స్వేచ ్ఛల్లోను, అవకాశల్లోను, సమానత్వాని ్న చేకూర్చడానికి, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సంరక్షిస్తూ, సౌభ్రాతృ త్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మాణం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చడం జరిగిందని సిఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఈ పుస్తకంలో మన జాతీయ గీతం జనగన మన, జాతీయ చిహ్నం, జాతీయ పతాకం, మన జాతీయ జంతువు, జాతీయ పక్షి,

జాతీయ పుష్పం వంటివి చిత్రాలతో సహా ఉదహరించి ఈ పుస్తకంలో పొందుపరా ్చరని సిఎస్ పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులో కి వచ్చి 74 ఏళ్ళు పూర్తి చేసుకొని 75వ వసంతంలోకి అడుగుడిన సందర్భంగా బాల బాలికల్లో మన రాజ్యాంగ ప్రవేశిక గొప్పదనాన్ని తెలియజేసి వారిలో రాజ్యా ంగం పట్ల అవ గాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస ్తకాన్ని రచించి ప్రచురించడం జరిగిందన్నారు.

భిన్నత్వా నికి నిలయమైన భారతదేశం ఏకత ్వంలో కొన సాగడానికి రాజ్యాంగం దోహదపడిందన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను పరిరక్షించు కోవాలసిన భాద్యత

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమం సాధ్యం

## - కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి !

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 4 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం, గుడుపల్లె మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలను నేరుగా కలసి గతంలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి 15వేలు, 18-59ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఏటా రూ 20వేల సాయం, నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతితో పాటు ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో కలి ్పంచడం జరుగు తుందన్నారు. 2014-19మధ్య కాలంలో ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే దాదాపు రెండువేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. మరలా చంద్రబాబు సిఎం కాగానే గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ వచ్చేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు కూడా చంద్రబాబుపాలన, జగన్ పాలన బేరీజు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు రామచంద్ర, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

## - టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేశ్ ఆగ్రహం

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిది:** బాధలు పడుతూ, ఉదయం నుంచి రాత్రి వరకు నిజాయితీగా వ్యాపారంచేసుకునే వాణిజ్య వర్గాలపై పోలీసుల్ని ఉసిగొల్పటం ప్రభుత్వం కక్షసాధింపు చర్యలే అని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ దుయ్యబట్టారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. నెల్లూరులో పెద్దారెడ్లు తనను ఛీకొట్టారన్న అక్కసుతోనే జగన్ టిడిపి సానుభూతిపరుల వ్యాపారులపై పోలీసులతో తనిఖీలు చేయించారన్నారు. తప్పుచేశారనే ఆధారాలు లేకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో ఇళ్లు కార్యాల యాల్లోకి వెళ్లమని పోలీసులకు ఎవరుచెప్పారు? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో వ్యాపార వర్గాలపై జరుగుతున్న దాడులు, అధికార పార్టీ వైధింపులపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలని కోరారు.. పాలకుల మాట విని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పోలీసులు, ఇతర అధికారులు కోర్టుల్లో సమాధానం చెప్పక తప్పదని రాకేశ్ పేర్కొన్నారు. వ్యాపార వర్గాలపై దాడులు, వేధింపులు ఆపాలని గతంలోఎన్నోసార్లు వాణిజ్య సంఘాలు వైకాపా ప్రభుత్వాన్నికోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల తరుణంలో పార్టీకి అండగా నిలిచేవ్యాపారులపై పోలీసులను ఉసిగొల్పిందన్నారు.

# రాష్ట్ర టిడిపి అనుబంధ కమిటీల్లో నియామకాలు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ కమిటీలో నూతననియామకాలు జరిగినట్టు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుతెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ (అదనం) నియామకం చేపట్టినట్టు పేర్కొన్నారు. వీరిలో ఉమా సాయికుమార్ గుప్తా, లక్ష్మి బొంతు, కళ్లం ఫణికుమార్‌రెడ్డి, బొడ్డపాటి శ్రీనివాసరావు, దాది శ్రీనివాసులు, జుత్తూరు కుళ్లయ్యప్ప, ముదుమంచి రాంబాబు, షేక్ బాషా, చీమల రాంబాబు ఉన్నారు. తెలుగు మహిల రాష్ట్ర కమిటీలో అదనపు నియామకాలు జరిగినట్టు అచ్చెన్నా యుడు తెలిపారు. వీరిలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మన్నవ శారద దేవి (సత్తెనపల్లి), రాష్ట్ర అధికారప్రతినిధిగా అడారి జానకి (యలమంచిలి), రాష్ట్రకార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య (కావలి), రాష్ట్ర కార్యదర్శిగా మెట్ల పద్మావతి (టెక్కలి) ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షునిగా చిరుమామిళ్ల కృష్ణారావు (నందిగామ), ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా బుగత రవితేజ (విజయవాడ సెంట్రల్) నియమితులయ్యారు. నర్సాపురం తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడిగా పసుమర్తి వీరవెంకట లక్ష్మణ వర్మ (తాడేపల్లిగూడెం) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తొగట, తొగటి సాధికార సమితి కన్వీనర్‌గా మడక చంద్రర్ (కడప) నియమితులయ్యారు.. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుర్ని, కరికాల, భక్తుల, నిస్సి కన్వీనర్‌గా టంకశాల హనుమంతప్ప (రాయదుర్గం), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అరెకటిక కన్వీనర్‌గా హనుమంత కారి హరికృష్ణారావు (తాడిపత్రి) ఎంపికయ్యారు. మొహమ్మదన అబ్దుల్ ఖలీల్ (ఉపాధ్యక్షుడు), షేక్ మొహిద్దీన్, సయ్యద్ మహబూబ్, పర్వీన్ భాను (జనరల్ సెక్రటీలు), హాజీ ముఖార్రమ్ హుస్సేన్, షేక్ మొహమ్మద్ అక్రమ్ (అధికారప్రతినిధులు), నియమితులయ్యారు.

# శృంగవరపుకోటలో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

## -ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా వైఎస్సార్సీ ముఖ్యనేతలు టిడిపిలో చేరిక -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్



సోమవారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీలోఇమడ లేకపోతున్నామంటూ పలువురు నాయకులు తెదేపా చేరుతున్నారు.. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధ స్థాయిల వైకాపా నేతలు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోసోమవారం టిడిపిలో చేరారు.. 15 మంది సర్పంచ్‌లు, 17 మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150 మంది పార్టీ ముఖ్యనేతలు భారీకాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర భవిష్యత్తుకోసం టిడిపితో కలిసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచేఉంటాయని లోకేష్ పేర్కొన్నారు.. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకుని రాబోయే టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.. పార్టీలో చేరిన వారిలోఎస్‌కోట ఎంపిపి సంది కోటేశ్వరరావు, ఎంపిటిసి లాగుడు లక్ష్మి ఎంపిటిసి మోసాడ గైరీశ్వరి, ఎంపిటిసి-1 దారా గిరి, ఎంపిటిసి2 మజ్జి దేవి, ఎంపిటిసి 4 వాకాడ సింహాచలం, ఎంపిటిసీ5 మెపాడ సునీత, ఎంపిటిసి 6 బి.ఆదిలక్ష్మి , ఎంపిటిసి బోజంకి వెంకటలక్ష్మి, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్‌లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొచ్చిన త్రినాధమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్ పిలుపు:** గత ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే, కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని లోకేష్ మండిపడ్డారు. యవగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యానని, వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అనాననరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తానని అనాననరు. చంద్రబాబు వస్తున్నామీ కోసం పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుని 2014-19 మధ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అనాననరు. పాదయాత్రచేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జగన్ తన పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసీలు, జడ్పీటిసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని లోకేష్ తెలిపారు. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని లోకేష్ అన్నారు.

**ఎస్‌కోటను కబ్జాల కోటగా మార్చారు: సుధారాణి:** ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాలకోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధాకారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. లోకేష్ సమక్షంలో టిడిపి చేరిన తర్వాత సుధారాణి మాట్లాడారు.. వైకాపాలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదని, మా సమస్యలనుజగన్‌రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారని అన్నారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమనినమ్మి ఇక్కడు వచ్చామన్నారు. రాబోయే రోజుల్లోచంద్రబాబు విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తామని సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో అవార్డుకు ఎంపికైన ఎపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** 2024వ సంవత్సరానికి గాను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో వరుసగా 6వ సారి ఏపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డుకు ఎంపికై 2.3.2024వ తేదిన కోల్‌కతాలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ ప్రభుత్వ సంస్థదితలతో పోటీపడి అవార్డు గెలుచుకున్న సంస్థ ఐ.టి విభాగం అధికారులను, సిబ్బందిని ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ప్రత్యేక ంగా అభినందించారు. ఈ సందర ్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థలలో లేని విధంగా ఏపిఎస్ఆర్‌టిసి మాత్రమే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు మరియు కాగిత రహిత టిక్కెట్లను సులభంగా జారీ చేసే సౌలభ్యాన్ని ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మారు తున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏపిఎస్ఆర్‌టిసి ముందుకు దూసుకెళ్తుందన్నారు. ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతమయ్యేలా కృషి చేయాలన్నారు.

# బాబు గ్యారంటీలు చెత్తబుట్టదాఖలు జగనన్న పథకాలతో ఓట్ల జల్లులు

## ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 4 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలకు తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరచేతిలో స్వర్గం చూపుతూ ఆరుపథకాలు, జాబ్ గ్యారంటీ ప్రజల మధ్యకు వస్తున్నారని అయితే ఆయన పథకాలను జనం నమ్మటం లేదని అయితే ముఖ్యమంత్రి జగనన్న ఐదేళ్ళుగా అందిస్తున్న పథకాలు ఓట్ల వర్షం కురిపిస్తాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి కుటుంబంతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు, వైకాపా నాయకులు ఆలయమర్యాదలతో ప్రోటోకాల్ వేంచేసి వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు వైపాకా నాయకుడు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**రాబోయేది జగనన్న పాలనే:రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరపాలి:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేది జగనన్నయే అని నారాయణస్వామి తెలిపారు. ఐదేళ్ళ పాటు నవరత్నాలను ఆమలు చేసారని నిరుపేదలకు గూడు వసతి కల్పించారని అన్ని వర్గాల ప్రజల ఖాతాల్లో నగదు జమచేసి వారిని ఆర్థికంగా నిలబెట్టారని నారాయణ స్వామి అన్నారు. ఏ వర్గం కూడా ప్రభుత్వంపై వ్యతిరేకతతో లేదన్నారు. మరో పాతికేళ్ళు జగనన్నే రాష్ట్రాన్ని పరిపాలిస్తారన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీ ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి ఆదుకుంటుందో ఆ పార్టీని జనం ఆదరిస్తారన్నారు. చంద్రబాబునాయుడు ఉమ్మడ పార్టీల అజెండాతో బిజెపితో పొత్తు పెట్టు కోవటానికి ఉవ్విళూరుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎవరి పొత్తు లేకుండా ప్రజలత సరా సరి పొత్తుపెట్టుకొని ముందుకు వెళుతున్నారని జనమే ఆయన బలమని నారాయణస్వామి అన్నారు.

# గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## - 16 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** గోకవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ డిఎస్పి కే శ్రీనివాసులు, కోరుకొండ సిఐ అడపా మురళి, వారిని అరెస్ట్ చేసి ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న 16.467 కేజీల గంజాయిని, మూడు సెల్‌ఫోన్‌లను, 830 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
DIPR No.13840/CL/Advt/1/1/2022-23 తేది:04.03.2024

వార్త


మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# అవి'నీతి'ఎంపి, ఎమ్మెల్యేలకు కళ్లెం!

అవినీతి, ఆశ్రితపక్షపాతం, కుంభకోణాల్లో కూరుకున్న ప్రజాప్రతినిధుల స్వేచ్ఛావిహారానికి సుప్రీం కళ్లెం వేసింది. ఇప్పటివరకూ ఉన్న వారికి చట్టపరమైన భద్రతను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అవినీతి, లంచాల కేసుల్లో ప్రజాప్రతినిధులకు ఎలాంటి మినహాయింపు ఉండదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణలను అనుసరించి ఎంపిలు, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును ఇచ్చింది. అంతేకాకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వారికి ఈ అధికరణలు రక్షణ నిచ్చాయి. అయితే ఇకపై ఇలాంటి కేసులనుంచి ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. మహిళా, లేదా పురుషప్రజాప్రతినిధులు ఎవరైనా సరే చట్టసభలో ఓటువేసేందుకు లంచం తీసుకోవడం, లేదా సభలో ప్రసంగించడం, ప్రశ్నలు వేసేందుకు లంచాలు తీసుకున్న సంఘటనలపై విచారణలో ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఈ వ్యవహారానికి సుప్రీం ధర్మాసనం ముగింపు చెప్పింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణ లు అవినీతి కేసుల్లో మాత్రం ప్రజాప్రతినిధులకు ఎలాంటి రక్షణ కల్పించవని స్పష్టంచేసింది. ఇప్పటివరకూ ఈ అధికరణలను అనుసరించి ఎంపికానీ, ఎమ్మెల్యేకాని ఎలాంటి పరువునష్టంకేసును ఎదుర్కొనే అవకాశం లేదు. ఎవరైనా ప్రజాప్రతినిధి అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేసినా స్పీకర్ తప్ప కోర్టులు ఎలాంటి చర్యలు తీసుకోలేవని ఈ అధికరణలు స్పష్టంచేస్తున్నాయి. సోమవారం సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు పాతతరం కోర్టు తీర్పును అనుసరించి భవిష్యత్తులో తీర్పులిచ్చే అవకాశం లేకుండా ఆ తీర్పును పక్కనపెట్టింది. 1998లో సుప్రీం కోర్టు పివి నరసింహారావు కేసులో సుప్రీం ఇచ్చిన మినహాయింపు పరిగణనలోనికి తీసుకోవడంలేదని వెల్లడించింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివీ ఉన్న మైనార్టీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉండగా 251 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడాది తర్వాత జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రజాప్రతినిధులు ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. సీతాసోరెన్ మరో నలుగురు లంచం తీసుకుని ఓట్లువేసారని సిబిఐ కేసులు నమోదుచేసింది. 1998లో ఈ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపి ఎమ్మెల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టం చేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది. లంచం అనేది వ్యక్తిగత నేరం కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధి లేదా ఎవ్వరైనా సరే అది వ్యక్తిగత నేరపూరిత వైఖరికి పాల్పడినట్లే అవుతుందని, రాజ్యాంగపరంగా ఉన్న రక్షణ ఇలాంటి కేసులకు వర్తింప చేయలేమని తెలిపింది. వాస్తవానికి 105, 194 అధికరణాలు లంచం కేసులనుంచి మినహాయింపు ఇవ్వలేదని, ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఇలాంటి రక్షణవల్ల అవినీతి ప్రజాప్రతినిధులకు అప్రకటిత మినహాయింపును ఇచ్చినట్లవుతుందని, దీనితో మరింతగా రెచ్చిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. అవినీతికర ప్రజాప్రతినిధులు ఉంటే భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చెడిపోతుందని స్పష్టంచేసారు. దీనితో ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధుల గొంతుల్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఈతీర్పుప్రకారం ఇప్పుడు కేసులు విచారణచేస్తే దేశంలోని 60శాతానికి పైగా ప్రజాప్రతినిధులందరూ అవినీతికేసుల విచారణను ఎదుర్కొనాల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు చరిత్రాత్మక తీర్పు వెలువడిందనే చెప్పాలి. కొన్ని దశాబ్దాలుగా ఓటుకు నోటు వ్యవస్థ నిరాఘాటంగా నడుస్తున్న సంగతితెలిసిందే. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పవిత్రమైన తీర్పులకు ఈ వ్యవస్థ భంగం కలిగిస్తోంది. ఇప్పటివరకూ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును పొందేహక్కు ఉన్న ప్రజాప్రతి నిధులకు ఇప్పుడు ఈతీర్పుతో ఎలాంటి మినహాయింపు లేకుండా పోయింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం ఏకగ్రీవ అభిప్రాయంతో ఈతీర్పును వెలువరించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పుకు విలువఇంకా ఉందనే భావనను స్ఫూరింపచేసిందనే చెప్పాలి. ఎన్నికైన మరుసటిరోజు నుంచే ఎంతమేర సంపాదించాలి? ఎన్ని ఆస్తులు కూడబెట్టుకోవాలి అనే ధ్యాసతోనే ఉంటున్న ప్రజాప్రతి నిధులు సామాజిక ఆర్థిక అభివృద్ధికంటే, వ్యక్తిగత అభి వృద్ధి శ్రేయస్సుపైనే దృష్టిపెడుతున్నారు. అంతేకాకుండా చిత్తశుద్ధి, నిజాయితీ, అంకితభావం, రాజ్యాంగ పరిరక్షణతోను, దేశభక్తితోపనిచేసినా ఎంపిలకు రాజకీయ ప్రతీకారాలతో ఎదురయ్యే తీర్పులకు కూడా ఇలాంటి కేసుల్లో రక్షణ లభిస్తుందనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే దేశంలో లెక్కలేనన్ని కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై నమోదైన సంగతి తెలిసిందే. కొందరు ఇప్పటికే జైళ్లలో కొనసాగుతుంటే మరికొందరు ముందస్తు బెయిల్‌తో కొనసాగుతున్నారు. ఇకపై భవిష్యత్తులో ఏప్రజాప్రతినిధికైనా ఇక లంచంతీసుకోవాలంటేనే వణుకుపుట్టించేదిగా వెలువరించిన ఈ తీర్పు రానున్నకాలంలో అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతిని ప్రక్షాళనచేస్తుందని నిస్సంకోచంగా భావించవచ్చు.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



### చారిత్రక కట్టడాలను గుర్తించాలి

తెలంగాణలోని ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించింది. దీంతో ఈ దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, సందర్శకులు పెరిగారు. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలు ఆంధ్రప్రదేశ్‌లో 129 ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం దేవాలయానికి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెప్తున్నారు. దీంతోపాటు గండికోట, లేపాక్షి, నాగార్జున కొండ తదితర కట్టడాలు, దేవాలయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇంకా ఉత్తరాంధ్రలో బొర్రాగుహలతోపాటు, పలుచారిత్రక కట్టడాలున్నాయి. వీటిలోకొన్నిశిథిలావస్థలోఉన్నాయి. అమరావతిలో వీటి గురించి తెలియాలంటే వీటినిరక్షించుకోవాలి. యునెస్కో వీటలోకొన్నింటినైనా ప్రపంచవారసత్వ సంపదగాగుర్తించాలి.

-యం.రాం.ప్రదీప్, తిరువూరు

### దీక్ష వినియోగంలో ఏపి టాప్

విద్యాసంబంధిత అంశాల పోర్టల్‌దీక్ష వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రం నుంచి 67 లక్షల మందిఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోర్టల్ వినియోగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంయుక్తంగా రూపొందించిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ దీక్ష యాప్ రూపొందించింది. ఇందులో అన్నితరగతులు, అన్నిపాఠ్యాంశాలకు సంబంధించి ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచారు. వీడియో, ఆడియో, పిడిఎఫ్ రూపంలో పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే దీక్ష ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నారు. లక్షలాది ఉపాధ్యాయులు దీక్షపోర్టల్ ద్వారా తమబోధనను మెరుగుపరుచుకున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సమయం ఇవ్వండి

డిఎస్సీ పరీక్షల సిలబస్ ఎక్కువ, పోస్టులు తక్కువ, పోటీ ఎక్కువ, సమయం తక్కువ. దీని కారణంగా అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ టెట్, డిఎస్సీ వెంట వెంటనే సమయం ఇవ్వకుండా నిర్వహించలేదు. అభ్యర్థులకు న్యాయం చేసేలా సమయం పెంచండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. అంతేగాక అనేక ప్రాంతాల్లో వడగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ముందుగానే స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రకటించాలి. అంతేగాక స్కూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు, నేడు విడత నిర్మాణపు పనులు చేపడుతున్నది. తరగతి గదుల్లో మరమ్మత్తులు చేస్తుండటం వల్ల విద్యార్థులు ఆరుబయట కూర్చోవడం జరుగుతున్నది. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండ తీవ్రతకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఏం చేసినా ప్రజలే

కాంగ్రెస్ ముక్త్ భారతే తన లక్ష్యమని నరేంద్రమోడీ 2014 నుంచి అంటూనే ఉన్నారు. అయితే ఆయన లక్ష్యం ఇంతవరకు నెరవేరలేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవలేదు. అయితే ఏ పార్టీ అయినా ముక్త్‌భారత్ చేసేవారు. ఓడించేవారు తుడిచి పెట్టేసేవారు నరేంద్రమోడీనో, రాహుల్‌గాంధీనో లేక మరో నాయకుడోకాదు ప్రజలు. ప్రజలే ఈ పనులు చేయగలరు. రాజకీయ పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే కర్త, కర్మ, క్రియ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బాండ్ల వివరాలు బయటపెట్టాలి

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం అయితే అసలు బాండ్ల వివరాలు బయటపెడతారా అనేది అసలు ప్రశ్న. ఇటీవల రిజర్వుబ్యాంకు స్వయానా సమాచార కమిషనర్ ఇచ్చిన తీర్పుని బుట్టదాఖలు చేసి సమాచారం తొక్కిపెడుతున్న తరుణంలో ఈ బాండ్ల వ్యవహారం బయటకు వస్తే సంతోషంతోపాటు రాజకీయ పార్టీల్లో పారదర్శకత కొంతవరకు అయిన వచ్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎరువుల కొరత ఎవరి పాపం!

సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానేవచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు కిలో గ్రాముకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-24లో సబ్సిడీని తగ్గించడంతోపాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత యేడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 339 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత యేడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 450 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ యేడు 42 శాతం మేర తగ్గిందని చెప్పవచ్చు. డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. ఫాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు యేడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబరు 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 శాతం కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది. కొన్ని యేళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరగడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది. సేంద్రియ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57 శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ.



1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. పి.ఎం ప్రణామ్ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశచూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం. కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. అందుకే పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేదికాదు. ఏదిఏమైనప్పటికీ కూడా లైన్లో నిలవడం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురుచూడడం గత ప్రభుత్వ హయాంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకే అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ పథకాన్ని అమలు చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని అంటుంది కేంద్ర ప్రభుత్వం. గత యేడాదిలో ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు కేటాయించగా రూ. 2.25 లక్షల కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే పిఎం ప్రణామ్‌ను తెరపైకి తీసుకొచ్చిందని వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం. ●

# వినికిడి పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

మాట్లాడడానికి, వినికిడికి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలా మందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతోపాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్దంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవడం మూలంగానే ఎంతోమందిచెవిటి, మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరుపిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతివెయ్యి శిశువుల్లో 5-6మంది వినికిడి లోపంతో పుడుతున్నారని వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయాటిక్ మందులతోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతినవచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు 110కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతో మంది శారీరకంగా, మానసికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలుకాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండడం ప్రతి ఒక్కరిబాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయడం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయడానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించడం తప్పనిసరి. సమస్య 30డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడి లోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంతఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్సతీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియర్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు. చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగపడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. అనంతరం పిల్లలకుస్పీచ్ థెరపీ చేయడం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యనుఎంత త్వరగాగుర్తించి చికిత్సచేస్తే అంత త్వరగామాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియర్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటర్ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించడం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడడం, తిరిగి మాట్లాడేలా చేయడం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. వయసు తోపాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండడం, టీవీసౌండ్ పెంచుతుండటం, చదువులో వెనుకబడిపోతుండడం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్దకాలుష్యం చట్టం తీసుకువచ్చింది. నిశ్శబ్దప్రాంతాల్లో వైద్యశాలలు, విద్యాసంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ●

# గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

**జె.జె.సి.పి బాబూరావు**

గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకరపోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకం. శాంతిభద్రత పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30వేల మందికిపైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలికావడం కడు విషాదకరం. గాజాలో చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేకం మంది ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలావరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్‌జోన్‌గాను మారింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పేట్రేగిపోయి గాజాను 'డెత్‌జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్‌జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది అని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపో



వడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావడం కడువిచారకరం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి స్పష్టంగా గమనించవచ్చు. యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం. భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945లో స్థాపించబడినప్పటి నుండి భద్రతామండలి నుండి ఇజ్రాయిల్‌ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40కంటే ఎక్కువసార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు. కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుడుకుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు. ఆవిధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒకపక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క యుద్ధానంతర ప్రణాళిక ప్రతిపాదించి వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం తమ ఆధీనంలోకి వస్తాయి అని, గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికిఉంటుంది అని, ఐరాస నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని చాలా స్పష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్‌చేసినట్లు పాలస్తీనాఆథారిటీ సైతంపేర్కొనడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. గాజాలో మానవ హననానికి స్వస్తిపలకాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ దేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనదికాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచేవిధంగా అంతర్జాతీయస్థాయిలో నిరసనలు చేపట్టడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏదిఏమైననూ అంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ●

# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడి అధినేత, బిహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిదంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత




వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ – మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్డ్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92



శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



**లక్నో, మార్చి 4:** సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

# ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్లు నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024-25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు




చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ–శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం

**ఇస్లామాబాద్, మార్చి 4:** పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



పీఎంఎల్–ఎన్, పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహబాజ్ ప్రమాణం చేశారు. కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముందు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

# హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

## జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్‌అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెపుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్థీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ




కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని, దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

# ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

## ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



**శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్పున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 ప్రాజెక్ట ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

## బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు

**ముంబై, మార్చి 4:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై–పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర



హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూపుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి4:** తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పుబట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది. తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.



'రాజ్యాంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం. మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంది' అని మందలించింది. ఎఫ్ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవారి అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వీ వాదనలు విని పిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ, మొహహమ్మద్ జుబెర్' కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

# సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం



## మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

**కాఠ్మండు, మార్చి 4:** భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్- యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్‌ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ పార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

# తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**కోయంబత్తూరు, మార్చి 4:** పద్మశేషాద్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్




బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

# అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

**కలకత్తా, మార్చి 4:** మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని, ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు. తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు వస్తున్నాయి.

# రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్‌ఐఎ దర్యాప్తు!

**బెంగళూరు, మార్చి 4:** బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫే పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టిపెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500-డి బస్సు దిగినట్లు సిసి



కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ విడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28-30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు : ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సాయుధ దళాలతో నిర్వహించిన సమావేశంలో ఎస్పి ప్రశాంతి మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిష్పక్షపాతంగా, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఉద్యోగ నిర్వహణ చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని, స్ట్రాంగ్ రూమ్ కేంద్రాలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు పలు సలహాలు సూచనలిచ్చారు. పరిసర ప్రాంతాలలో నిరంతర సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఏర్పాట్లు చేయడం, పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు చేర్చి భద్రపరచడం మొదలగు అంశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మరియు విమర్శలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అత్యంత పకడ్బందీగా పటిష్ట ప్రణాళికతో బందోబస్త్ ఏర్పాట్లు చేయనున్నట్లు ఎస్పీ ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పి ఎస్ఎస్.శేఖర్, ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు, ఏలూరు



వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఎన్నికల నిర్వహణ కోసం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు భరోసా కల్పించే నిమిత్తం సాయుధ బలగాలతో పోలీస్ సిబ్బంది ఏలూరు పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## స్పందన అర్జీలకు నాన్యమైన పరిష్కారం చూపాలి
### కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం.మార్చి 4 ప్రభాతవార్త :స్పందనలో వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేటులోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ స్వీకరించారు. పిర్యాదు దారుల సమస్యలను అడిగి తెలుసుకుని, అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీ జేస్తున్నారు. అర్జీదారులు సంతృప్తితో తిరిగి ఇంటికి పయనం అవుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తి పెరిగేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పని సరిగా పరిష్కరించడానికి అవసరం అయితే ఎక్కువ సమయం తీసుకుని అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగు దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకుండా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం చక్కగా నిర్వహించినట్లయితే జిల్లా స్పందన కార్యక్రమానికి ఎక్కువ తాకిడి ఉండదని, మండల అధికారులు గమనించాలన్నారు. స్పందన కార్యక్రమం ఉదయం 10 గంటలకే మొదలు అవుతుందని, జిల్లాలో వివిధ శాఖలు అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టరు సుమిత్



కుమార్ ఆదేశించారు.ఈ రోజు స్పందన కార్యక్రమంలో ప్రజలు నుండి 228 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. ఏ గురదాసు పెద్దిరాజు వీరవాసరం మండలం వడ్డిగూడెం నివాసి. అగ్నిప్రమాదంలో నా ఇల్లు పూర్తిగా బూడిద అయ్యింది. ప్రభుత్వ సాయం అందజేయగలరని కోరారు.ఏ పడాల మోహిన వరలక్ష్మి పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామ నివాసి. నా భర్త చనిపోయారు కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగోలేదు. రెండు సార్లు వితంతు పెన్షన్ పెట్టుకున్నాను.మంజూరు కాలేదు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇచ్చార్చి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణశాఖ పిడి కానాల సంగీత్ మధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శం
### మంత్రి కారుమూరి

అత్తిలి - మార్చి 4( ప్రభాత వార్త ): రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వటంతో పటు18 లక్షల ఇళ్ళు కట్టించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కె దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి లో మండలానికి చెందిన ఇండ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణి కార్యక్రమంలో మంత్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు .ప్రభుత్వం పేదవాడి సొంత ఇంటికలను నిజం చేసిందని అన్నారు. అత్తిలి లోనే 786 మందికి ఇండ్ల పట్టాలు అందచేసినట్లు తెలిపారు. మండలంలో 2750 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. దీనివలన ఇంటి పై అప్పు పొందటానికి కూడా వీలుంటుందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే అబద్దపు మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి నాగేశ్వరరావు కోరారు. పేదరికం తగ్గిందని , విద్యాపరంగా అభివృద్ధి సాధించామని అన్నారు. ఈ సందర్భంగా అత్తిలి పంచాయతీ మంజూరు చేసిన పట్టాలను అత్తిలి షష్ఠి కమిటీ వారికీ , మండల ఎస్సీ సంఘం వారికీ , బిసి సంఘం వారికీ , టైలర్స్ సంఘం వారికీ , మోటార్ మెకానిక్ యూనియన్ వారికీ మానవతా సంస్థ వారికీ మంత్రి నాగేశ్వరరావు అందచేశారు . కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , జెడ్పిటిసి అద్దాల జానకి , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు ,అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , కూనపరెడ్డి జయరాజు , రంభ సుజాత , పెన్మెత్స రామరాజు, జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్ ,జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు , వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు , ధనుమూరి తాతాజీ , కందుల సత్యనారాయణ , తాసిల్దార్ ఏ . తాతారావు ,ఎంపిడిఓ వివిఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా రవాణా చేస్తున్న బియ్యం సీజ్

చాట్రాయి, మార్చి 4, ప్రభాతవార్త : చాట్రాయి మండలం పోలవరం సమీపంలో కోళ్ల ఫారం లో రేషన్ బియ్యం అక్రమంగా నిలబవుంచి రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు తన సిబ్బందితో సోమవారం సీజ్ చేశారు.వివరాల ప్రకారం కోళ్ల ఫారం లో 30 టన్నుల రేషన్ బియ్యం నిల్వ ఉంచి సోమవారం మధ్యాహ్నం తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగా సమాచారం తెలుసుకుని సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో లారీలో తరలిస్తున్నారని ఈ కేసులో మాదిరాజు కృష్ణ శివ దీప్, పెద్దిరెడ్డి రామచంద్రావు, లారీ డ్రైవర్ చిలకా రవికుమార్, లారీ యజమాని కొత్త రామ కోటేశ్వరరావు లపై 6ఎ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరరావు, పోలవరం వీఆర్వో శేషకుమారి ఉన్నట్లు అయిన తెలిపారు.

**అక్రమ రేషన్ బియ్యం షరా మామూలే**

చాట్రాయి మండలంలో అక్రమ రేషన్ బియ్యం యదేచ్ఛగా తరలిపోతోందని పలువురు అంటున్నారు. చాట్రాయి మండలం నుండి తెలంగాణ రాష్ట్రం బోర్డర్ కావడంతో నిత్యం ఏదో గ్రామం



నుండి బియ్యం తరలింపుతున్నాయని ఈ ప్రాంతంలో పెద్దిరెడ్డి రామచంద్రావు అక్రమ రేషన్ బియ్యానికి డాన్ గా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలిపోతున్న విషయం అధికారులకు పోలీసులకు తెలిసినప్పటికీ మామూళ్లు వల్ల పట్టుకోవడం లేదని ఆరోపణలు సర్వత్రా వినపడుతున్నాయి. మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే అక్రమ రేషన్ బియ్యం అరికట్టవచ్చని అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ దందా కొనసాగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిట్టవరం లో 80 లక్షలతో అభివృద్ధి పనులు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త :గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కొరకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెట్టామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు సోమవారం నాడు మండలంలోని చిట్టవరం గ్రామంలో రూ:36.60, లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే రక్షిత మంచినీటి సరఫరా పైపులైను పనులకు శంకుస్థాపన చేశారు,మరియు రూ: 43, లక్షలు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్, జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన పలు సిమెంటు రహదారులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు ను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో రూ:43 లక్షలతో నిర్మించిన వివిధ సిమెంట్ రహదారులను రూ:37, లక్షలతో రెండు ఆవాసమునకు సంబంధించిన రక్షిత మంచినీటి పైపులైను విస్తరణ పనులకు భూమి పూజ చేససంమన్నారు. గ్రామంలోని ఇంటర్నల్ రోడ్లు లింక్ రోడ్లు పూర్తి చేసే మన్నారు నరసాపురం ప్రధాన రహదారి నుండి గొంది వరకు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తి చేయటం జరిగిందన్నారు. హౌసింగ్ లేఔట్స్ పనులు పూర్తి అయ్యింది అన్నారు. చిట్టవరం గ్రామంలో ప్రధానంగా మంచినీటి సమస్యను అధిగమించుట కొరకు గత సంవత్సరం రూ:80 లక్షలు జలజీవన్ మిషను నిధులు మంజూరు చేసుకుని ఆరు నివాస ప్రాంతాలలో పైపులైన్లు కు ఖర్చు పెట్టే మన్నారు. మిగిలి ఉన్న రెండు ఆవాసములకు పైప్ లైన్లు మోటార్లకు సంబంధించి నేడు శంకుస్థాపన చేసిరూ:37, లక్షలతో పనులు పూర్తి చేసి గ్రామాల్లోని శివారు ప్రాంతంలో ఉన్న ప్రతి ఇంటికి స్వచ్ఛమైన రక్షిత మంచినీరును అందిస్తామన్నారు. ఒక కోటి 30 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి చేసుకున్న మన్నారు. నాడు నేడు పనుల్లో స్కూళ్లు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. కమ్యూనిటీ హాలుకు అదనంగా మూడు లక్షలు నిధులు ఇచ్చేమన్నారు. గ్రామంలో అందుబాటులోకి వచ్చిన ప్రతి పనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. జగనన్న కాలనీలలో అర్హులై గృహంలో నిర్మించుకునే వారికి రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపీపీ మైల బత్తుల సోనీ, గ్రామ సర్పంచ్ దాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, పి ఎ సి డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిలేటి మధు, కోళ్ల శ్రీను,జక్కంపూడి నాని,పట్టా సుబ్బారావు ఏలూరి పండు, తదితరులు పాల్గొన్నారు.





## వైసీపీలో చేరిన గుర్నాథరావు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు జెట్టి గుర్నాథరావు వైసీపీలో చేరారు. తొలుత సీఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ కండువాను గుర్నాథరావుకు వేసి సాదరంగా ఆహ్వానించారు. రాజంపేట ఎం.పీ మిథున్‌రెడ్డి, ఏలూరు జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ ఆళ్ల నాని పాల్గొన్నారు. గుర్నాథరావుతో 15 నిమిషాలు పైగా సీఎం జగన్ మాట్లాడినట్లు ప్రభాతవార్తకు అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ పరిస్థితి గురించి గుర్నాథరావును



సీఎం జగన్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. గుర్నాథరావుతో పాటు జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావును సీఎం జగన్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకుడు బీవీఆర్.చౌదరి, వీరితో పాటు విజయవాడ వెళ్ళినట్లు సమాచారం.

## వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో శివరాత్రికి భారీ ఏర్పాట్లు
### - పీఠాధిపతి గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి సిద్ధాంతి వెల్లడి

తాడేపల్లిగూడెం,మార్చి 4 ప్రభాతవార్త :తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలో ఉన్న శ్రీ బాలా త్రిపురసుందరి పీఠంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి చేశామని పీఠాధిపతి గరిమెళ్ళ వెంకట రమణ శాస్త్రి సిద్ధాంతి వెల్లడించారు. సోమవారం ఆ పీఠం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరంపాలెం లోని బాలా త్రిపురసుందరీ పీఠంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఈ నెల ఏడో తేదీన ప్రారంభమై తొమ్మిదో తేదీతో ముగుస్తాయనారు. లక్ష మంది భక్తులు స్పటిక లింగ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. త్వరలో అయోధ్యలో రెండు ఎకరాలు విస్తీర్ణంలో బాలా త్రిపురసుందరి పీఠం నిర్మాణం జరుగుతోందన్నారు. యూపీ సీఎం యోగి అధిత్యనాథ్ చేతుల మీదుగా దానిని ప్రారంభిస్తామని చెప్పారు. శివరాత్రి సందర్భంగా వీరంపాలెం వచ్చే భక్తులకు లక్ష వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశామని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ ప్రతి ఐదు నిముషాలకు తాడేపల్లిగూడెం నుండి వీరంపాలెం కు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అభ్యంతరం లేకుండా తాడేపల్లిగూడెం డీఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా పీఠం చుట్టూ సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ మహా శివరాత్రి కి సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు.బాలా త్రిపురసుందరి పీఠంలో రాజకీయాలకు అతీతంగా మహా శివరాత్రి ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. మహా శివరాత్రి రోజు ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు స్పటిక లింగ దర్శనం ఉంటుందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. భక్తులందరూ బాలా త్రిపురసుందరి పీఠం వారికి సహకరించాలని విజ్ఞప్తిచేశారు.



## ప్రభుత్వ పెన్షన్ సొమ్మును వైసిపి నాయకుల చేతుల్లో పెట్టిన మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవోలను సస్పెండ్ చేయాలి

భీమవరం మార్చి 4 ప్రభాతవార్త : పాలకొల్లు నియోజకవర్గం లో ప్రభుత్వ పెన్షన్ సొమ్మును వైసిపి చేతుల్లో పెట్టిన మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు సస్పెండ్ చేయాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. 48 గంటల్లో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు. ఆయన సోమవారం పాలకొల్లు నియోజకవర్గం లో మార్చి నెల ఒకటి రెండు తేదీల్లో పంపిణీ చేయాల్సిన పెన్షన్ సొమ్మును అక్రమార్గాన వైసిపి నాయకులు పంపిణీ చేశారని,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ భీమవరం కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకులు పంపిణీ చేసిన ఫోటోలు, ఆడియోను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షన్ సొమ్ము పార్టీ నాయకులకు ఇచ్చి ఓటర్ల ను ప్రలోభ పెట్టడం తీవ్రమైన నేరమన్నారు.ప్రభుత్వ పెన్షన్ సొమ్మును వైసీపీ ఇంచార్జ్ గుడాల గోపి ఇస్తున్నట్లుగా దుష్ప్రచారం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని చెప్పడం కమిషనర్, ఎంపీడీవోల ఉద్యోగ విధులు దుర్వినియోగం చేయడమేనని తెలిపారు.వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్లకు వెళ్లి ఇవ్వాల్సిన పెన్షన్లను పార్టీ ఆఫీసుల వద్ద, సత్రాల వద్ద ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ రూ. 6.50 కోట్ల రూపాయల



పెన్షన్ సొమ్ము పక్కదోవ పడితే బాధ్యులు ఎవరని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శం : మంత్రి కారుమూరి

అత్తిలి – మార్చి 4( ప్రభాత వార్త ): రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వటంతో పటు18 లక్షల ఇళ్ళు కట్టించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కె దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి లో మండలానికి చెందిన ఇండ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణి కార్యక్రమంలో మంత్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు .ప్రభుత్వం పేదవాడి సొంత ఇంటికలను నిజం చేసిందని అన్నారు. అత్తిలి లోనే 786 మందికి ఇండ్ల పట్టాలు అందచేసినట్లు తెలిపారు. మండలంలో 2750 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. దీనివలన ఇంటి పై అప్పు పొందటానికి కూడా వీలుంటుందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే అబద్దపు మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి నాగేశ్వరరావు కోరారు. పేదరికం తగ్గిందని , విద్యాపరంగా అభివృద్ధి సాధించామని అన్నారు. ఈ సందర్భంగా అత్తిలి పంచాయతీ మంజూరు చేసిన పట్టాలను అత్తిలి షష్ఠి కమిటీ వారికీ , మండల ఎస్సీ సంఘం వారికీ , బిసి సంఘం వారికీ , టైలర్స్ సంఘం వారికీ , మోటార్ మెకానిక్ యూనియన్



వారికీ మానవతా సంస్థ వారికీ మంత్రి నాగేశ్వరరావు అందచేశారు . కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , జెడ్పిటిసి అడ్డాల జానకి , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు ,అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , కూనపరెడ్డి జయరాజు , రంభ సుజాత , పెన్మెత్స రామరాజు, జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్ ,జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు , వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు , ధనుమూరి తాతాజీ , కందుల సత్యనారాయణ , తాసిల్దార్ ఏ . తాతారావు ,ఎంపిడిఓ వివిఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు దృష్టి పెట్టాలి :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం మార్చి 4 జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలోనిర్వహించుకునేందుకు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంయుక్తంగా జిల్లాలోని నియోజకవర్గ స్థాయి అధికారులతో వర్నలబిలిటీ, క్రిటికల్ పోలీస్ స్టేషన్లు, ప్రాంతాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను, పోలింగ్ స్టేషన్ల



పై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,461 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో ఇప్పటికే గుర్తించిన వర్నలబిలిటీ, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల, ప్రాంతాలను ముందుగా క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలన్నారు. క్రిటికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ వర్నలబిలిటీ, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల మధ్య వ్యత్యాసాన్ని విపులంగా వివరించారు. గత ఎన్నికల్లో ప్రత్యేక ఫోర్స్ లను వినియోగించడం జరిగిందని, ఇప్పటి నివేదికల ప్రకారం అదనంగా ఫోర్స్ లను కోరడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ల ప్రాంతాల వాస్తవ పరిస్థితులను మరి ఒకసారి బేరీజు వేసుకొని క్షుణంగా పరిశీలించుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే తక్కువ ఫోర్స్ తో ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి.శివనారాయణ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, తణుకు పురపాలక సంఘం కమీషనరు బి.వెంకట రమణ, తణుకు తహశీల్దారు బి.యంముక్తేశ్వర రావు, పోలీసు అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

## వానరాలు దాహార్తి కి మంచినీళ్లు



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం ఈ కొత్తపల్లి గ్రామం పరిధిలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారిలో వానరులు వందల సంఖ్యలో ఉంటాయి వాటికి ఎండా కాలంతో వేడి ఎక్కువగా వేడి ఉ ఒడటంతో వానరాలకు ఆ పరిసర ప్రాంతాలలో మంచినీళ్ల దొరికే అవకాశం లేక అల్లాడుతున్న ఓనరాలకు పెద్ద మనసుతో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన కన్వీనర్ పచ్చమట్ల ధర్మరాజు శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ అధ్యక్షులు మంచినీళ్ల తొట్టెలని ఏర్పాటుచేసి వాటర్ ట్యాంకర్ తో వానరులకు దాహార్తిని తీర్చేందుకు మంచినీళ్లు పోయడం జరుగుతుందన్నారు ఆయన మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఇష్టదైవమైన ఆంజనేయస్వామి స్వరూపాలు అయిన ఓనరులకు దాహార్తిని తీర్చుటకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు


# సీఎం జగన్ మహిళలకే ప్రాధాన్యత

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మహిళల పక్షపాతి సీఎంజగన్మోహన్‌రెడ్డి అని, అన్నింటిలోనూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అన్నారు. జంగారెడ్డిగూడెం 9వ సచివాలయ పరిధిలోని 140 మందికి లబ్ధిదారులకు సోమవారం ఇళ్ళస్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పట్టణాధ్యక్షుడు అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఏలూరు ఎం.పీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైసీపీ సీనియర్



నాయకులు మేడవరపు విద్యాసాగర్, కౌన్సిలర్ దొంతు మాధవ్, చిన్న తిరుపతి దేవస్థానం డైరెక్టర్ వాసా రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ బత్తిన చిన్న, చక్రధరరావు, చిప్పాడ వెంకన్న, నౌడు అశోక్, నేత్రు గనేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల తిరిగి నిర్మాణం పై పేటెంట్ హక్కును పొందిన అందే



पेटेंट कार्यालय, भारत सरकार | The Patent Office, Government Of India
डिजाइन के पंजीकरण का प्रमाण पत्र | Certificate of Registration of Design

ORIGINAL

डिजाइन सं. / Design No. : 402006-001
तारीख / Date : 12/12/2023
पारस्परिकता तारीख / Reciprocity Date* :
देश / Country :

Certified that the design of which a copy is annexed hereto has been registered as of the number and date given above in class 09-09 in respect of the application of such design to DEVICE FOR RECYCLING PLASTIC WASTE in the name of 1.Dr. Andey Venkata Ramana 2. Mr. Prashant Dadasaheb Jadhav 3.Rohan R. Vardhaman 4.Dr. Mahendra Kailas Sonawan 5.Dr. C. Vijai 6.Dr. Ram Bajaj 7.Ziyauddin Seikh 8.Dr. D Sasikala Devi 9.Dr. Pooja Nagpal.

In pursuance of and subject to the provisions of the Designs Act, 2000 and the Designs Rules, 2001.

Controller General of Patents, Designs and Trade Marks


నరసాపురం ప్రభాతవార్త :స్థానిక శ్రీ వై.ఎన్.కళాశాలలో డా. సి.ఎస్.రావు పి.జి.సెంటర్ నందు అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. అందే వెంకట రమణ 'ప్లాస్టిక్ వ్యర్థ పధార్థాలను మరలా ఉపయోగించుకునే పరికర డిజైన్' పై పేటెంట్ హక్కును పొందినారు. 'మనం నిత్యం వాడి పాడేసే చెత్తను అనగా పార్సెల్ కవర్లు, కూరగాయల కవర్లు ఇటువంటి వన్నింటినీ ముక్కలుగా చేసి మరలా మనం వాడుకునే విధంగా తయారుచేస్తుందని, నాతో పాటుగా వివిధ రంగాలకు సంబంధించిన మరొక ఎనిమిది మంది కలసి దీని డిజైన్ ను



తయారు చేసి పేటెంట్ కు పంపామని, ద పేటెంట్ ఆఫీసు, భారత ప్రభుత్వం వారు దీనికి ఆమోదం తెలిపి దానికి సంబంధించిన పత్రంను పంపడం జరిగిందని' రమణ వివరించారు. ఈ విషయం పై కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ' నేడు వ్యర్థపధార్థాల సమస్య చాలా ఉందని, ప్రతీచోట దీనికి పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఇటువంటి సమయంలో కళాశాలలో పనిచేస్తూ సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి పరికరాన్ని డిజైన్ చేసి కళాశాలలోనే మొదటి పేటెంట్ ను పొందడం అభినందించదగ్గ విషయమని' రమణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, మేనేజ్ మెంట్ స్టడీస్ హెడ్ డా. ఆర్.పార్థసారధి, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం పాల్గొని వెంకట రమణ ను అభినందించారు.

# ఎ.పోలవరంలో అభివృద్ధి శూన్యం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరంలో అభివృద్ధి శూన్యంగా ఉందని, చింతలపూడి టీడీపీ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ విమర్శించారు. ఎ.పోలవరంలో రోషన్‌కుమార్ పర్యటించారు. తొలుత డాక్టర్ అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు టీడీపీలో చేరారు. గ్రామంలో టీడీపీ కార్యకర్తలున్న వీధిలో వైసీపీ నాయకులు సీసీ రోడ్లు వేయకుండా, వారి పార్టీ నాయకులున్న వీధుల్లో మాత్రమే పోస్తున్నారని రోషన్‌కుమార్ ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రోషన్‌కుమార్ బాబు షూరిటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, మండల ప్రెసిడెంట్ సాయిల



సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు - ఎమ్మెల్యే నిమ్మల

## - పట్టణ 27 వార్డులో ఇంటింటి పాదయాత్ర

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు నియోజకవర్గంలో వైసీపీ నాయకులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి జనసేన నాయకులతో కలిసి సోమవారం పాలకొల్లు పట్టణ 27 వార్డులో ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ అధికారంలోకి రాబోయే టీడీపీ జనసేన కూటమి అమలు చేసే పథకాలను చెబుతున్నారు. ఎన్నికలు రాబోతున్నాయని ఈ తరుణంలో కల్లబొల్లి మాటలు చెప్పే వైసిపి నాయకులు మాటలు నమ్మవద్దన్నారు. జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయని వైసీపీ నాయకులు రాబోయే కాలంలో చేస్తామని చెబుతున్నారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను కనీసం మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. అసంపూర్తిగా ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రం, చంద్రబాబు ఉ ద్యానవనం, అబ్దుల్ కలాం ఉద్యానవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం వంటివి అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని సౌకర్యాలతో సుందరవణంగా నిర్మితమైన అంబేద్కర్ సామాజిక భవనంకు కనీసం రంగులు వేయించలేకపోయారని ఆరోపించారు. టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో అసంపూర్తి దశలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేసే బాధ్యత నాదేనని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్



మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. దళితులను దగా మోసం చేయడమే కాకుండా ఉన్న పథకాలను తీసేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ వీర వెంకటరమణ కార్యదర్శి తోట వెంకటేశ్వరరావు అధ్యక్షులు జోగి శివప్రసాద్ బూత్ కన్వీనర్ ముక్తబత్తుల దొరబాబు వార్డు నాయకుడు హెూతాహరి నారాయణ , గుగ్గిలపు నాగేశ్వరరావు షిరిడి పాలకొల్లు పట్టణ అధ్యక్షులు జివి రాష్ట్ర టిడిపి కార్యదర్శి పేచ్చెట్టిబాబు, జనసేన నాయకులు బోనం నర్సయ్య, సిడగం సూరి, పినిశెట్టి శ్రీనివాస్ సమన్వయ కమిటీ సభ్యులు బోనం మనసబు మీసాల రామచంద్రరావు జగ్రత్ రాంబాబు మండాది అవినాష్ అల్లం తాతాజీ పకీర్ బాబు పట్టణ గణేష్ కొల్లు పవన్ కుమార్ మీసాల నారాయణ షేక్ బాజీ సిలార్ పొట్నూరీఅప్పన్న తమ్మినీడి సత్యనారాయణ అంగర చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 99. 9% పల్సపో లియో పూర్తి



నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలంలో 99.9% పల్స్ పోలియో పూర్తయినట్లు పెద పెదనిద్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. కె భాగ్యశ్రీ తెలియజేశారు మిగిలిన చిన్నారులను గుర్తించుటకు 14 హెల్త్ వెల్నెస్ సెంటర్లో నందు 184 మంది పల్స్ పోలియో చుక్కలు వేయుటకు మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి మిగిలిన 120 మందికి పల్సపోలియో చుక్కలను వేయడం జరిగిందని తెలియజేశారు మండలంలో4023 చిన్నారులు 0 నుండి 5సంవత్సరాలు చిన్నారులకుగాను 3995 చిన్నారులకు మొదటి రోజు పోలియో చుక్కలు వేయడం జరిగింది రెండవ రోజు120 మందిని గుర్తించి పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు మండలంలోఇంటింటికి వెళ్లి వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ బి. ప్రియదర్శిని. పి హెచ్ ఎం జై. మరియమ్మ. ఎం పి హెచ్ ఈ ఓ కృపావరం. ఏ. ఎన్. ఎం లు. ఆశ వర్కర్లు హె. స్వ చ్చాందా సేవకులు ఉన్నారు

# వృద్ధులను మోసం చేసిన పాత నేరస్తుడు అరెస్ట్


అత్తిలి – మార్చి 4( ప్రభాత వార్త):ముగ్గురు వృద్ధులకు మాయమాటలు చెప్పి నగదు కాజేసిన కొవ్వూరు మండలం పశివేదల గ్రామానికి చెందిన షేక్ నాగూర్ మీరా వల్లి అలియాస్ అభి అనే పాత నేరస్తుడు ను తణుకు పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తణుకు పట్టణ సిఐ ఎం నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు షేక్ నాగూర్ మీరావల్లి పై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 46 కేసుల్లో నిందితుడని తెలిపారు. ఏటీఎం కార్డు మార్పిడి, బ్యాంకుకు వచ్చిన కస్టమర్లకు మాయమాటలు చెప్పి డబ్బులు దొంగలించడం, ప్రభుత్వ పథకాలు ఇస్తానని మోసం చేసి డబ్బులు కాజేయడం వంటి నేరాలు చేసిన నిందితుడని చెప్పారు. 2011 నుంచి గతంలో అనేకసార్లు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించినప్పటికీ అతనిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి గత నెల 13న



విడుదల అయ్యి వచ్చిన మీరవల్లి వచ్చాడన్నారు. తణుకులో ఈనెల1వ తారీఖున ముగ్గురు వృద్ధులను మోసం చేశాడని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేయడంలో సహకరించిన ఎస్సైలు పి.అప్పారావు, కె.శ్రీనివాస్ కానిస్టేబుళ్లు ప్రసాద్, ఉదయకుమార్, మురళి, వీర్రాజులను సీఐ నాగరాజు అభినందించారు.

## రోటరీ జంగారెడ్డిగూడెంకు నాయకత్వం ఎంపిక

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రోటరీ జంగారెడ్డిగూడెం 2024-25 సేవా సంవత్సరం అధ్యక్షునిగా ఊడా రాంగోపాల్ (గోపీ), కార్యదర్శిగా బవిరిశెట్టి హనుమాన్ తిలక్ సారథ్యంలో 2024 జులై 1 నుంచి 2025 జూన్ 30వ తేది వరకు సేవా కార్యక్రమాలు చేపడుతుందని రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఎలక్ట్ దాకారపు కృష్ణ తెలిపారు. రోటరీ సర్వసభ్య సమావేశం స్థానిక మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సందర్భంగా 2024-25 కార్యదర్శి ఎంపిక ప్రక్రియ జరగగా, బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌ను సభ్యులు ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఆమోదించారు. దాకారపు కృష్ణ మాట్లాడుతూ గతంలోనే ఊడా రాంగోపాల్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోగా, నేడు గోపీ సారథ్యంలోని కార్యవర్గానికి కార్యదర్శిగా



బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. పాలపర్తి శ్రీనివాస్, కేఎల్ఎన్.ధనకుమార్, జవ్వాజి ఉమావెంకటేష్, పడాల సూర్యనారాయణరెడ్డి, అయినపర్తి చంద్రశేఖర్, జయవరపు కుమార్, సందీప్ తదితరులు పాల్గొని నూతన నాయకత్వాన్ని అభినందించారు.

## రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



తాడేపల్లిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం రూరల్ మండలం దండగర్ర గ్రామస్తుల 107 సంవత్సరాల కల నెరవేరుస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రామాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దండగర్ర మహిళల ఆనందోత్సాహాల మధ్య ఆదివారం రాముడు గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని మంత్రి కొట్టు అత్యంత భక్తి శ్రద్ధలతో అర్చక స్వాముల మంత్రోచ్ఛారణలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన రామాలయాన్ని తరతరాలు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా నిర్మించే పని తలపెట్టిన ఈరోజు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు. 1917లో ఇక్కడ రామాలయాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అనంతర కాలంలో గ్రామంలో కనీసం బడి భవనం లేకపోవడంతో రాముడు గుడి ప్రాంగణంలోనే బడిని నిర్వహించే వారన్నారు. కేవలం శ్రీరామనవమి రోజు మాత్రమే కళ్యాణం నిర్వహించి ఆ తర్వాత ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యానికి గురైన రామాలయాన్ని శాశ్వత ప్రాతిపదికన రాతి కట్టడంతో నిర్మించాలని సంకల్పం తనకు కలిగిందన్నారు.


# వేగవరంలో పారామిలటరీ సిబ్బంది

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే పారామిలటరీ సిబ్బందికి మండలంలోని వేగవరం నోవా ఇంజనీరింగ్ కళాశాలలో వసతి సౌకర్యం కల్పించారు. జంగారెడ్డిగూడెం సీఐ రాజేష&, ఎస్సై జ్యోతి బసు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## 'కరాటం' మద్దతు కోరిన 'గారపాటి'

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబుతో సోమవారం మూడు గంటల పాటు భేటీ అయ్యారు. బుట్టాయగూడెంలోని ఆయన స్వగృహంలో చౌదరి సమావేశమై ఏలూరు పార్లమెంట్ పరిధిలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు లాంటి సమస్యలకు పరిష్కారం దొరకాలంటే పెద్దల సహకారం కావాలని గారపాటి చౌదరి కోరారు. దీనికి రాంబాబు సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలు ఉన్న వ్యక్తి ఏలూరు ఎం.పీగా గెలిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని, తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని గారపాటి చౌదరికి హామీనిచ్చారు. ఈ ప్రాంత వాసుల కలలు నిజం చేయడానికి కలిసి పనిచేద్దామని గారపాటి చౌదరికి కరాటం రాంబాబు హామీనిచ్చారు.





## బీసీలు జయహొ కార్యక్రమానికి తరలిరావాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విజయవాడలో మంగళవారం జరగనున్న జయహెూ బీసీ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గంలో ప్రజలు భారీగా తరలిరావాలని చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సొంగా రోషన్ కుమార్ సోమవారం పిలుపునిచ్చారు.

## టిడిపి ఆవిర్భావంతోనే బీసీలకు స్వాతంత్రం

## - రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చేట్టి బాబు.

### - 5న జరిగే జయహొ బిసి సదస్సుకు తరలి వెళ్దాం



పాలకొల్లు... ప్రభాతవార్త: రాష్ట్రంలో టిడిపి ఆవిర్భవం తర్వాతనే బీసీలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి, బీసీ సంఘాల నాయకుడు పెచ్చేట్టి బాబు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు మేలు జరిగేలా బీసీల హక్కులు, రక్షణ సాధనకై ఈనెల 5వ తేదీన మంగళగిరిలో జరగబోయే బీసీ జయహెూ సదస్సుకు పాలకొల్లు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని బాబు పిలుపునిచ్చారు. బీసీ అంటే టిడిపి, టిడిపి అంటే బీసీ అని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా మేలు జరిగింది టిడిపి హయాంలో మాత్రమేనన్నారు. సమావేశంలో పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షుడు %స్త్రజ%, రాష్ట్ర కార్యదర్శి పేచ్చెట్టి బాబు, యలమంచిలి మండలం అధ్యక్షులు మామిడిసెట్టి పెద్ది రాజు,పాలకొల్లు మండలం అధ్యకుడు కోడి విజయ్ భాస్కర్,అందే కోటి వీరభద్రం,గుడాల ప్రసాద్, పొట్నూరీ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదవాడి కష్టసుఖాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

చింతలపూడి ప్రభాతవార్త మార్చి 2: రాష్ట్రంలో పేదల తలరాతలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ దే అని చింతలపూడి మండల పరిషత్ అధ్యక్షుడు డా.బి.రాంబాబు నాయక్ అన్నారు. శనివారం చింతలపూడి మండల పరిషత్ కార్యాలయం అవరణలో రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు, జెడ్ పి టి సి నీరజా సుధాకర్ లు మాట్లాడుతూ గత చరిత్రలో లేని విధంగా ముప్పై లక్షల ఇళ్లు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. మళ్ళీ కాబోయే ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ప్రజలు ఘంటా పథంగ చెబుతున్నారు అని అన్నారు. మళ్ళీ వైసీపీ ప్రభుత్వం రాక పోతే రాక్షసులు వస్తారని ప్రజలకు తెలుసు అని వారు అన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు కొప్పుల నాగు, జిల్లా వైసీపీ నాయకుడు జి.రాజేష్ నాయుడు, మరియు మండలంలోని సర్పంచ్ లు పాల్గొన్నారు.

## చర్చ్ నిర్మాణానికి మందపాటి కృష్ణమూర్తి లక్ష రూపాయలు విరాళం అభినందనీయం : ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల మార్చి 3 (ప్రభాతవార్త) :చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని బొండాడ పెదపేట లూ ధరన్ చర్చి నిర్మాణానికి మందపాటి కృష్ణమూర్తి వారి తాతయ్య మందపాటి రామారావు జ్ఞాపకార్థం లక్ష రూపాయలు విరాళం ఎమ్మెల్యే మంతెన రామరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ శాశ్వతంగా గుర్తింపు ఉండే విధంగా చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన కృష్ణమూర్తి అభినందనీయులన్నారు. విరాళం అందజేసిన దాత మందపాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ తన తాతయ్య మందపాటి రామారావు పేరు శాశ్వతంగా గుర్తుండాలని లక్ష రూపాయలు విరాళాన్ని అందజేయడం అయిందన్నారు. లక్ష రూపాయలు విరాళాన్ని సంఘ పెద్దలు చిలకపాటి జయేంద్ర రావు, రమేష్, ఆదాము మరి కొంతమంది సంఘ సభ్యులకు అందజేశారు.



కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ కన్వనర్ జుత్తుగ నాగరాజు, మాజీ జెడ్పిటిసి గేదెల జా న్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ అధ్యక్షులు తోట ఫణి బాబు, మందపాటి కృష్ణమూర్తి, గొర్ల లక్ష్మణ్, జి.ఫణీంద్ర, కందుల అరవింద్, కందుల రమేష్, రెడ్డిపల్లి జనార్ధన్, మందపాటి గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మంతెన రామరాజును గెలిపించాలి



కాళ్ల మార్చి 2, (ప్రభాతవార్త) : ఉండి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మంతెన రామరాజును గెలిపించాలని ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ కన్వనర్ జుత్తుగ నాగరాజు అన్నారు. మండలంలోని పెదమిరం, వేంపాడు, బోండాడ, బొండాడపేట, ఎల్.ఎన్. పురం, ఆనందపురం, మాలవానితిప్ప, బోసు కాలనీ, కలువపూడి, పల్లిపాలెం, పాతాళమెరక, జువ్వలపాలేం, ఏలూరుపాడు, కాళ్ల కూరు, దొడ్డనపూడి, కాళ్ల, కొలనపల్లి, కోమటిగుంట, సీసలి, జక్కరం గ్రామాలలో తెలుగు దేశం జనసేన పార్టీల జనసేన-తెలుగుదేశం నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆత్మీయ సమావేశాల్లో పలు గ్రామాల్లోఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ పార్టీ టికెట్ గురించి ఎంతోమంది ఆశించారని అయితే రెండు సంవత్సరాల క్రితం సిట్టింగ్ ఎమ్మెల్యేలకి పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందని అచ్చం నాయుడు, తోట సీతారామలక్ష్మి తదితరులు మినీ మహానాడులో ప్రకటించు జరిగిందన్నారు. మహానాడులో ఇచ్చిన మాట ప్రకారం తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా అధిష్టానం తనకు పార్టీ టికెట్ ప్రకటించడం జరిగింది అన్నారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలోనూ సమస్యలు పరిష్కారానికి తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్య క్రమం లో అన్ని గ్రామాల తెలుగు దేశం జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఆయా గ్రామా ఆయా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ మంచినీటి తదితర సమస్యలను ఆత్మీయ సమావేశంలో పలువురు ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన నియోజకవర్గ కన్వీనర్ జుత్తుగ నాగరాజుల దృష్టికి తెచ్చారు. సమస్యలు సత్వరవే పరిష్కరించడానికి కృషి చేస్తామని బారీమెజార్టీతో పార్టీని గెలిపించాలనిఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన నియోజకవర్గ కన్వీనర్ జుత్తుగ జుత్తుగ నాగరాజులు కోరారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న ఉండి నియోజకవర్గాన్ని జనసేనపార్టీ కలవడంతో భారీ మెజార్టీ తో గెలిపిస్తామని ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు నాయకులకు తెలిపారు.

# తెదేపా మండల అధ్యక్షుడిని మార్చేందుకు రంగం సిద్ధం

### - చంద్రబాబును కలిసిన బలమైన వర్గం
### - గ్రూపులు కలవాలంటే మార్పు అనివార్యమంటున్న కార్యకర్తలు

చాట్రాయి, మార్చి4, ప్రభాతవార్త : చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిని మార్చేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుని చాట్రాయి మండలం నేతలు కలిసి మండలంలో నెలకొన్న పరిస్థితులను అధినేతకు వివరించారు. మండలంలో గ్రూపులకు ఆజ్యం పోసింది ప్రస్తుత మండల అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు అని అధినేతకు సవివరంగా తెలియజేసినట్టు తెలుస్తోంది. మండలంలో బలమైన వర్గం సంతకాలు సేకరణ కూడా చేసి పార్టీ అధ్యక్షుడిని మార్చుకుంటే విజయం సాధించటం కష్టం అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. మొదట్లో నూజివీడు ఇన్చార్జిగా పనిచేసిన ముద్ర బోయిన వెంకటేశ్వరరావుకు ఇప్పుడు వరకు అనుకూలంగా ఉన్న మరిడి చిట్టిబాబు ఇప్పుడు ప్రస్తుత ఇంచార్జ్ అయిన కొలుసు పార్థసారథి వైపుకు వచ్చారని అప్పట్లో నియంతగా వ్యవహరించి పలువురిని సస్పెండ్ చేసేందుకు ప్రయత్నాలు చేయటంతో పాటు మండల స్థాయి నాయకులను సైతం పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారని అటువంటి అధ్యక్షుడు కింద పనిచేయటానికి మేము ససేమేరా ఒప్పుకోమని బలమైన వర్గం వాదిస్తోంది. దీనిపై ఇప్పటికే కొలుసు పార్థసారథికి మండల పరిస్థితులు వివరించగా ఆయన కూడా మార్పు అనివార్యం అనే పరిస్థితికి వచ్చినట్టు తెలుస్తోంది. మండల పార్టీ అధ్యక్షుడు బాధ్యత సరైన రీతిలో వ్యవహరించలేదని సారధి కూడా నమ్మినట్లు తెలుస్తోంది. మండల పార్టీ అధ్యక్షుడు అంటే జాతీయ పార్టీ అధ్యక్షుడిగా బలమైన నాయకుల్ని సైతం లెక్కచేయకుండా వ్యవహరించారని అందువల్ల అతని కింద పని చేయటం మా వల్ల కాదంటూ వందలాది మంది కార్యకర్తలు సంతకాలు సేకరణ చేసి అధినేత చంద్రబాబుకు అందజేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీ ఆన్లైన్లో ఇప్పటికీ గతంలో మండల పార్టీ అధ్యక్షురాలుగా పనిచేసిన బొంతు వరలక్ష్మి పేరు ఉందని అందువల్ల ఆమెనే కొనసాగించాలని పార్టీ వర్గాలు పట్టుబడుతున్నాయి. దీనికి తోడు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొట్టు విజయ్ చౌదరి కుమారుడు (ఎన్నారై) కూడా ఫోన్లో అధినాయకత్వానికి తెలియపరచినట్టు ఆయన వివరించారు. చిట్టిబాబు అసమర్ధ నాయకత్వం వల్ల పార్టీ ప్రతిష్ట భ్రష్టు పట్టిందని వర్గ విభేదాలు రోజురోజుకు పెరిగిపోయాయని విభేదాలు పూర్తిగా తొలగాలంటే పార్టీ అధ్యక్షుడు మార్పు అనివార్యమని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొట్టు లక్ష్మణరావు, బొట్టు వరలక్ష్మి చంద్రబాబును కలిసి అర్జీ సమర్పించినట్టు ఆయన వివరించారు. పార్థసారథి చాట్రాయి వచ్చిన సమయంలో నాయకులు ఒకే వేదిక మీదకి ఎక్కినప్పటికీ ఎడమొహం పెడముఖంగా ఉండగా మనుషులు కలిశారు మనుషులు కలవలేదని వార్త పార్టీ వర్గాల్లో చర్చ నియాంశంగా అయింది. దీనిపై అధినాయకత్వం దృష్టి పెట్టగా వాస్తవమని తేలడంతో రేపు మాపో మార్పు



చేస్తారని తెలుస్తోంది. నూజివీడు అభ్యర్థిగా పార్థసారధిని కేటాయించినప్పటికీ ఏ కార్యక్రమం జరిగినా వర్గాలు స్పష్టంగా కనపడుతుండటంతో విసుకెత్తిన పార్థసారథి మండల పార్టీ అధ్యక్షుడు పదవి బీసీలకు కేటాయించాలని అధిష్టానానికి చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో చాట్రాయి మండల రాజకీయం రసవత్తరంగా మారింది. ముద్రబోయిన వెంకటేశ్వర వెంట తిరిగిన సమయంలో మీసం తిప్పిన మరిడి నేడు తోక ముడుచుకునే పరిస్థితి ఏర్పడింది. ఆదివారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరగగా గ్రూపులు కారణంగా చిట్టిబాబును మార్చలేదని ఉద్దేశంతో చాలామంది హాజరు కాలేదు. పెనమలూరు నుండి నూజివీడుకు వచ్చిన పార్థసారధికి నియోజకవర్గంలో గ్రూపుల్లో బెడద తట్టుకోవటం కష్టంగా మారింది. నియోజకవర్గంలో గ్రూపులను సమన్వయం చేసుకోకుంటే ఓటమి తప్పని అభిప్రాయంలో ఉన్నటువంటి తెలుస్తోంది. దీనిపై అధిష్టానం రెండు రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. నీది ఏమైనా గ్రూపులు కలవకుంటే సారధి గెలుపు కష్టం అనే అభిప్రాయం ప్రతినోటా వినవస్తోంది.

## జయహో బిసి విజయవంతం చేయండి

భీమవరం టౌన్ మార్చి 4 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ బీసీ ముఖ్య నాయకుల సమావేశం భీమవరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లతో గుంటూరు జిల్లా కాజా గ్రామం నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా రేపు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే జయహో బిసి రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల కులాలకు బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారని నియోజకవర్గంలోని టిడిపి జనసేన బీసీ నాయకులు అందరూ జయహో బీసీ మహాసభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. భీమవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి బీసీ నాయకులను చట్టసభలలోను స్థానిక సంస్థలలో అనేక పదవులలో ప్రాతినిధ్యం కల్పించారని బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ద్వారా వెనుకబడిన తరగతలకులాలకు లాభం చేకూరుతుందని రేపు జరిగే జయహో బిసి భారీ బహిరంగ సభకు భీమవరం నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో బీసీ నాయకులు ప్రధానికం హాజరు కావాలని తెలిపారు. ఈసమావేశంలో భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృద్విశంకర్ భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష



కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ మైలాబత్తుల ఐజాక్ బాబు ఎండి నౌషాద్ పామర్తి వెంకటరామయ్య విజ్జురోతు రాఘవులు గంట త్రిమూర్తులు కోంద్రు శ్రీనివాస్ పంతం వెంకటసతీష్ జంపన ధనరాజు చల్లబోయిన గోవింద్ పాల శ్రీరామదాస్ వీరమల్లు సూరిబాబు మల్లువలస రాము మద్దుల రాము పడమట సోమేశ్వరరావు దొంగ వెంకటేశ్వరరావు నేదునూరి గంగాధర్ తిలక్ యలమంచిలి శ్రీనివాస్ శివకవి సాంబమూర్తి కాపా అమరబాబు అంగర వెంకటేశ్వరరావు ఐఎస్ యాదవ్ పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఓటమి ఖరారైంది : మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి - మార్చి (ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్లో వైసిపి ఓటమి ఖరారు అయిందని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ జోస్యం చెప్పారు. సకల జనుల చైతన్యం కోసం నిర్వహిస్తున్న రేపటి కోసం పాదయాత్ర తణుకు మండలం కోనాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ముద్దాపురం గ్రామంలో మహిళలు తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇంటివసతి లేక ఇబ్బంది పడుతున్నట్లు విన్నవించారు. డ్రైనేజీ సమస్య ఇబ్బంది పెడుతోందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రేపటి కోసం పాదయాత్ర విజయవంతంగా సాగుతోందని వివరించారు. అత్తిలి మండలంలో 80 కిలోమీటర్లు, ఇరగవరం మండలంలో 90 కిలోమీటర్ల పైగా కాలినడకన ఊరూరా తిరిగినట్లు వివరించారు. ఈ వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్ని కాదని చెప్పారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని, అదే ఒరవడి లో మంగళవారం నాడు మంగళగిరిలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. బీసీ రక్షణ చట్టం వివరాలు ప్రజల ముందు ఉంచబోతున్నారని, బీసీ డిక్లరేషన్ ని కూడా ప్రకటిస్తున్నారని ఆరిమిల్లి రాధాకృష్ణ వివరించారు. వైసిపి తో ప్రయాణం చేసిన ప్రశాంత్ కిషోర్ వైసిపి చిత్తుచిత్తుగా ఓడిపోతుందని లెక్కలతో సహా బయట పెట్టారని వివరించారు . దీనిని బట్టి ప్రజల నాడి ఎలా ఉందో తెలిసిపోతుందని చెప్పారు. పల్లె నిద్రలో భాగంగా ఆరిమిల్లి రాధాకృష్ణ దువ్వ లోనే బస చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముళ్ళపూడి వెంకటకృష్ణ రావు, బీసీ సెల్ అధ్యక్షులు గొబ్బల శ్రీనివాస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ , తణుకు మండలం జనసేన అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు మండల తెలుగు యువత అధ్యక్షులు దేవళ్ళ కృష్ణమోహన్, బూరుగుపల్లి ఆనంద రమేష్, చిటికెన సత్యనారాయణ, మెరిపే అమృత్ రావు, వాక సోమేశ్వరరావు, వల్లభనేని వీరస్వామి, ముల్లపూడి శ్రీనివాసరావు, సిరిసెటి వెంకటేశ్వరరావు, కట్ట సూర్యరావు, బొరుసు సత్యనారాయణ, శ్రీరాముల చిన్ని, రుద్ర గణపతి ,పి సత్యనారాయణ పాల్గొన్నారు .

## వలంటీర్ల భవిష్యత్తు బాగుంటుంది : మంత్రి కారుమూరి

అత్తిలి - మార్చి 4( ప్రభాత వార్త ): ముఖ్యమంత్రి జగన్ మానస పుత్రిక ఐన వలంటీర్ల వ్యవస్థకు భవిష్యత్తులో మరింత ప్రోత్సాహకం ఉంటుందని , వాలంటీర్లు కష్టపడి పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు కోరారు. అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మండపంలో మండలంలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ పార్టీ రహితంగా పథకాలు అమలు చేయటం వల్లే వాలంటీర్లు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవటంలేదని అన్నారు. మానవత్వం లేకుండా ప్రతిపక్షాలు వలంటీర్ల వ్యవస్థను విమర్శిస్తున్నారని అన్నారు . సేవలు అందిస్తున్న వాలంటీర్లకు పెద్దల ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. విమర్శించిన వారికి బుద్ధి వచ్చేలా వాలంటీర్లు సేవలు అందించాలన్నారు అర్హులైన వాలంటీర్లకు ఇండ్ల స్థలాలు అందచేస్తామని చెప్పారు. భవిష్యత్తులో వలంటీర్ల వేతనం పెరగటంతో పాటు సేవలు క్రమబద్ధికరించే ఆలోచన ముఖ్యమంత్రి కి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు సేవ వజ్ర , సేవా రత్న , సేవా మిత్ర అవార్డులతో పాటు సత్కరించారు. నర్సాపురం పార్లమెంట్ వైసీపీ ఇంచార్జి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య



వారధిగా వాలంటీర్లు పనిచేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో వలంటీర్ల సేవలు ఎంతో ముఖ్యమని అన్నారు. ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , జెడ్పిటిసి అద్దాల జానకి , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , బి సి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , పెన్మెత్స రామరాజు , తనుకొండ దయా మణి , తదితరులు మాట్లాడారు. అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు , వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు , ధనుమూరి తాతాజీ , కందుల సత్యనారాయణ ఎంపిడిఓ వివిఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలి...

ఉండి: మార్చి 4, ప్రభాతవార్త : సోమవారం ఉండి తహశీల్దార్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికలు (2024) పై ఉండి, ఆకువీడు మండల తహశీల్దార్ లు, ఎంపీడీవో లు, ఈవోపిఆర్డి లు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి ప్రిపరేటరీ మీటింగ్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉండి (60) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ, సీత పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ లోని రెండవ అంతస్తులో స్ట్రాంగ్ రూమ్ %ಆ% ఉమెన్ ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ఒకటి, రెండు పార్ట్స్ నందు కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులు వారి ఖర్చులు నివేదికలను మూడుసార్లు వ్యయ పరిశీలకులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా అక్రమంగా నగదు గాని, వస్తువులు గాని, రవాణా చేస్తున్న, లేదా పంపిణీ చేస్తున్న వెంటనే ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ఈఎస్ఎంఎస్ యాప్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. పోలింగ్ కు మూడు, నాలుగు రోజులకు ముందు ఎక్కువ క్రైమ్స్ జరిగే అవకాశం ఉంటుందని, చాలా అప్రమత్తంగా అధికారులు ఉండాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన



మార్గదర్శకాలు, నిబంధనల పుస్తకాలను, బాగా చదువుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణం లో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో ఉండి, ఆకువీడు మండల తహశీల్దార్ లు, ఎంపీడీవో లు, ఈవోపిఆర్డి లు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమం గా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

అత్తిలి - మార్చి 4( ప్రభాత వార్త ): రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగుచున్నట్లు వచ్చిన సమాచారఒ మేరకు అత్తిలి మండలం కె.సముద్రపు గట్టు గ్రామం వద్ద ఎపి 37 టిడి 1498 నెంబరు గల మహేంద్ర ఆల్ఫా ప్లస్ వాహనము లోఅక్రమ రవాణా చేస్తున్న11 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ను విజిలెన్సు, రెవిన్యూ పౌర సరఫరా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాహనం డ్రైవర్ కొత్యాల అనిల్ కుమార్ ను అధికారులు ప్రశ్ని0చగా రేషన్ బియ్యం, వాహనము అత్తిలి గ్రామానికి చెందిన ఇర్రి గౌరీ శంకర్ కు చెందినవి తెలిపారు. రేషన్ బియ్యంను కార్డ్ దారుల వద్ద కిలో రు.20 లకు కొనుగోలు చేసి తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం గ్రామం నకు చెందిన భాషా కు ఎక్కువ ధరకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనిఖీల్లో రు.44 వేలు విలువ కలిగిన బియ్యం , లక్షా 20 వేలు విలువ కలిగిన వాహనం మొత్తం లక్షా 64 వేలు విలువ కలిగిన సొత్తును



సీజ్ చేసి ఇర్రి గౌరీ శంకర్, కొత్యాల అనిల్ కుమార్, భాషా అను వారిపై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ తనికీ నందు విజిలెన్సు ఇన్స్పెక్టర్ పి. . శివరామ కృష్ణ, అత్తిలి సిఎస్డీటి డి..సుబ్రమణ్యం పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన నరసింహరాజు..

ఉండి. మార్చి4. ప్రభాతవార్త :మండల పరిధిలోని ఎండగండి గ్రామంలో 153 మంది ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు చేతుల మీదగా సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ పత్రం అందించడం మామూలు విషయం కాదన్నారు. గత పాలకులు



పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వాన్ని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో జగన్ గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు జగన్ పై ఉండాలని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కనకదుర్గ మహంకాళి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, వైస్ ఎంపీపీ దత్తల సుజాత రాణి, గ్రామ సర్పంచ్ గోగులమండ చిన్న కృష్ణమూర్తి, సచివాలయ కార్యదర్శి కాళీపట్నం పవన్ కుమార్, లబ్ధిదారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ జగపతి రాజుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు!

భీమవరం టౌన్ మార్చి 4 ప్రభాతవార్త : ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజుకు హైదరాబాదులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రిచర్స్ సొసైటీ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ప్రధానం చేసింది. శనివారం రాత్రి హైదరాబాదులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం డైరెక్టర్ సీనియర్ ఐఏఎస్ అధికారి డి చక్రపాణి, ఎన్ ఆర్ ఎస్ సి మాజీ డైరెక్టర్ పద్మశ్రీ బిఎల్ దీక్షితులు, హైదరాబాద్ కేర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మంజుల, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పి రాజేశ్వరరెడ్డి వంటి ప్రముఖుల సమక్షంలో తనకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ప్రధానం చేశారని తెలిపారు. జియో టెక్నికల్ ఇంజనీర్ గా, సీనియర్ ప్రొఫెసర్ గా, సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకుడిగా, దేశంలోనే ప్రతిష్టాకరమైన ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్



గాను శవాలందించి భావిభారత ఇంజనీర్లను తీర్చిదిద్దటంలో డాక్టర్ జగపతి రాజు చేసిన కృషికి గాను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ జగపతి రాజును పలువురు సహచర అధ్యాపకులు, ప్రొఫెసర్స్ అభినందించారు.

## మానవతా కృతజ్ఞతలు.

అత్తిలి - మార్చి 4( ప్రభాత వార్త ):అత్తిలి మానవత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం అత్తిలి మానవత సంస్థ కార్యకలాపాల నిర్వహణకు గ్రామ పంచాయతీ వారు 3 సెంట్ల స్థలం ను కేటాయించి పత్రాలను రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అందచేసినందులకు సంస్థ అధ్యక్షులు బోడపాటి సూర్యచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. అత్తిలి పంచాయితీ పాలక వర్గానికి, గ్రామ పెద్దలకు మానవత తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కార్పొరేషన్ స్థాయిలో భీమవరం అభివృద్ధి...

### - అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసాం...
### - పట్టణంలో మేజర్ రోడ్ల తో పాటు లింకు రోడ్లు కూడా నిర్మించాం...
### - ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం టౌన్ మార్చి 4 ప్రభాతవార్త : భీమవరం పట్టణాన్ని కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 100 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, మరిన్ని అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ కూడా జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్నంలో మూడు కోట్ల 25 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా రెండవ వార్డు లోని టిడ్కో హౌస్ వద్ద 18 లక్షల 60 వేల నిధులతో నిర్మించిన కాంపౌండ్ వాల్ ను ఆయన ప్రారంభించారు. ఒకటోవ వార్డు మొదలియార్ స్కూల్ వద్ద 18 లక్షల నిధులతో షేక్ మస్తాన్ బీబీ ఇంటి నుండి సాయిబాబా మెడికల్ వరకు నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఐదవ వార్డు నరసయ్య అగ్రహారం లో 18 లక్షల 96 వేల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, ఆరో వార్డు గాదిరాజు వారి వీధిలో 22 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, రెండవ పట్టణం 30 వ వార్డులో 40 లక్షలతో హన్సి కల్యాణ మండపం జంక్షన్ నుండి బలుసుమూడి రామాలయం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం 31 వ వార్డులో కోటి 71 లక్షల 50 వేల నిధులతో బలుసుమూడి రామాలయం నుండి ఆదిత్య కాలేజీ వరకు నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. తదనంతరం ఇదే వార్డులో వినాయక టెంపుల్ కొమరాడ రోడ్డు వద్ద 38 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధికి ఘన స్వాగతం పలికిన ప్రజలు: ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆయా వార్డులకు వెళ్ళగా అక్కడున్న ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయతగా



పలకరించుకుంటూ ముందుకెళ్లారు. ముఖ్యంగా కొమరాడ రోడ్లో బలుసుముడి వద్ద విద్యార్థులు ఆయనతో కరచాలనం చేయడానికి పోటీపడ్డారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్: ఇంటిపట్టాలను అందించిన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పట్టణంలోని ఆరో వార్డు గాదిరాజు వారి వీధిలో పేదలకు పంపిణీ చేసిన స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రెండో వార్డ్ లో పార్టీ జెండా ఆవిష్కరణ.. రెండో వార్డ్ లో వైసిపి పార్టీ జెండాను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడ వాడల వైసీపీ జెండా ఎగురుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రతి ఇంటికి నవరత్న పథకాలతో పాటుగా ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు.

# పాలకొల్లులో నారీ శక్తి వందన్ యాత్ర



పాలకొల్లు(పోడూరు), మార్చి-04, ప్రభాతవార్త: పాలకొల్లులో నేషన్ ఫస్ట్ రన్ ఫర్ మోడీ అనే నినాదంతో నారీ శక్తి వందన్ యాత్ర సోమవారం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ అధ్యక్షతన జరిగింది. స్థానిక విద్యార్థులతో 100 అడుగుల జాతీయ జెండాతో జాతీయత ఉట్టిపడేలా గాంధీ బొమ్మల సెంటర్ నుండి బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చట్టసభలో ప్రవేశపెట్టిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశా పెట్టినందుకు, గృహిణులు కోసం ఉజ్వల యోజన, భేటీ బచావో భేటీ పడవో, స్వచ్ఛ భారత్, విశ్వకర్మ యోజన పథకాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ ర్యాలీ చేపట్టమన్నారు. ముఖ్య అతిథిలుగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ రావూరి సుధ, మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జ్ కపర్ది, పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఎర్రంశెట్టి పద్మారావు, కో- కన్వీనర్ దొంగ కుమార్, జిల్లా ఉప అధ్యక్షులు మామిడి శివయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత 6ఏ కేసు నమోదు



పోడూరు, మార్చి-04, ప్రభాతవార్త: మండలంలోని కవిటం కిరాణా షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. దీనిపై పౌరసరఫరాశాల డీటీ ఐవీవీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కవిటం లాకు వద్ద దుకాణాదారుడు గ్రంధి కేశవ దుర్గా కనకం 10 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ చేశారు. విజిలెన్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు ఎస్పీ శ్రీకరణం కుమార్ ఆదేశానుసారం ఎస్సై సీహెచ్. రంజిత్ కుమార్, ఏవో పి.సురేష్ సిబ్బందిలో పట్టుకున్నారు. యజమానిపై 6ఏ, 7 కేసులను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఆగమన సన్నాహాల్లో 'అనన్య'

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జయరామన్, అరవింద్, చందన, సుమన్ ముఖ్య తారాగణంగా ప్రసాదరాజు బొమ్మిడి దర్శకత్వంలో శ్రీసిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమానాగశివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం 'అనన్య' హర్రర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథా చిత్రంగా రూపొందించిన ఈ చిత్రం సెన్సార్‌తో సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతుంది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు ఖచ్చితంగా అలరించి తమ శ్రీసిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ శుభారంభాన్ని ఇస్తుందని ఆశిస్తున్నామని నిర్మాత జంధ్యాల గంగాధర శర్మ సోమవారం పేర్కొన్నారు. సెన్సార్ సభ్యుల ప్రశంసలు దండిగా అందుకున్న అనన్య ప్రేక్షకుల ఆదరాభిమానాలు సైతం పుష్కలంగా పొందుతుందనే నమ్మకం ఉందని దర్శకుడు ప్రసాదరాజు బొమ్మిడి తెలిపారు. జబర్దస్త్ అప్పారావు, పొట్టి చిట్టిబాబు, సుజాత, క్రాక్ శ్రీమణి ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి పీఆర్వో ధీరజ్, అప్పాజీ డ్యాన్స్ బ్రదర్ ఆనంద్, బాలా, ఫైట్స్ దేవరాజ్, మ్యూజిక్ త్రినాథ్ మంతెన, మాటలు హరికృష్ణ, బొమ్మిన వెంకట్, ఎడిటింగ్ ఏఎస్.రత్నం, ఎడిటింగ్ నందమూరి హరి, సహ నిర్మాత బుద్దాల సత్యనారాయణ, సమర్పణ జంధ్యాల రత్నమణికుమారి, నిర్మాత జంధ్యాల ఉమానాగశివగంగాధర శర్మ, కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం ప్రసాదరాజు బొమ్మిడి అని ఆయన తెలిపారు.




# పాలకొల్లులో నారీ శక్తి వందన్ యాత్ర



పాలకొల్లు(పోడూరు), మార్చి-04, ప్రభాతవార్త:: పాలకొల్లులో నేషన్ ఫస్ట్ రన్ ఫర్ మోడీ అనే నినాదంతో నారీ శక్తి వందన్ యాత్ర సోమవారం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ అధ్యక్షతన జరిగింది. స్థానిక విద్యార్థులతో 100 అడుగుల జాతీయ జెండాతో జాతీయత ఉట్టిపడేలా గాంధీ బొమ్మల సెంటర్ నుండి బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చట్టసభలో ప్రవేశపెట్టిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశా పెట్టినందుకు, గృహిణులు కోసం ఉజ్వల యోజన, భేటీ బచావో భేటీ పడవో, స్వచ్ఛ భారత్, విశ్వకర్మ యోజన పథకాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ ర్యాలీ చేపట్టమన్నారు. ముఖ్య అతిథిలుగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ రావూరి సుధ, మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జ్ కపర్ది, పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఎర్రంశెట్టి పద్మారావు, కో- కన్వీనర్ దొంగ కుమార్, జిల్లా ఉప అధ్యక్షులు మామిడి శివయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.


# అభ్యర్థుల ఎన్నికల వ్యయం వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి : కలెక్టర్ వెంకటేష్

## -అసెంబ్లీకి రూ.40 పార్లమెంట్ అభ్యర్థికి రూ.95 మాత్రమే ఖర్చు చేయాలి

ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన దగ్గర నుండి ఎన్నికల వ్యయ పరిశీలనా బృందాలు నమోదు చేయడంలో,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించ్చాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ టీం, వీడియో సర్వేలెన్స్ టీం, పరిశీలనా బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్, ఎంసిసి, మీడియా సర్టిఫికేషన్ మానేటరింగ్ బృందాలకు నిర్వహించిన శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జెసి బి.లావణ్య వేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ సంబంధిత బృందాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను రెండు, మూడు సార్లు చదివి వాటిలోని అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. దానితోపాటు ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను, సూచనలను కూడా అవగాహనా చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం గాని, పొరపాట్లుకు గాని ఆస్కారం లేకుండా చూసుకోవాలన్నారు. ఆయా బృందాలకు ఇచ్చే వాహనాలకు జిపిఎస్ అమరిక కూడా ఉంటుందని, వారికి నిర్దేశించిన ప్రాంతాలలో సంబందించిన బృందాలు అన్ని ప్రాంతాలలో పర్యటించాల్సి ఉంటుందన్నారు. శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి, రూ.40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు, పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి రూ.95 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేందుకు అనుమతి ఉందని, అంతకు




మించి ఖర్చు చేస్తే, అర్హత కోల్పోయే అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయా టీంలు అభ్యర్థులకు ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్నికల వ్యయాలను తెలియ పరచాలన్నారు. ఎన్నికల కమిషన్ ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం అనే యాప్ ద్వారా ఎన్నికల వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు సదరు యాప్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీడియో క్లిప్పింగ్స్ ను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ , అభ్యర్థుల ప్రచార ఖర్చులను నిర్ణయించిన రేట్లు ప్రకారం నమోదు చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పక్కాగా అమలు అయ్యేలా సంబంధిత బృందాల నిఘా ఉండాలన్నారు. వారికి నిర్దేశించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల వ్యయ నమోదుకు సంబందించిన ఆమోద, ఆమోదయోగ్యం కాని వ్యయాలను అంచనా వేయడంలో సంబందించిన టీం లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు సంబంధించి 'సి – విజిల్ ' యాప్ కూడా అందుబాటులో ఉందన్నారు. ఎన్నికల నిబంధలను విరుద్ధంగా వ్యవహరించేవారిపై 'సి – విజిల్ ' యాప్ లో ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇన్కమ్ టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయ పరిశీలనలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా అధిక మొత్తంలో నగదు రవాణా చేసే సమయంలో సదరు నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపించకపోతే సీజ్ చేయడం జరుగుతుందని, అదే విధంగా 10 లక్షల రూపాయలకు మించి నగదు రవాణా చేసే వారి వివరాలు ఆదాయపు పన్ను శాఖల అధికారులకు తెలపాలన్నారు. తొలుత ఆయా బృందాలు నిర్వర్తించవలసిన విధులు, బాధ్యతలు, మార్గదర్శకాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీ చక్రపాణి సవివరంగా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను, వాణిజ్య పన్నుల శాఖ, ట్రెజరీ, ఎక్సయిజ్, తదితర శాఖల అధికారులు, సంబంధిత వివరాలను తెలియజేసారు. సమావేశంలో డిఆర్వో పుష్పామణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్య తేజ, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, ఆర్డీఓలు ఎన్ఎస్.కె.ఖాజావలి, కె.అద్దయ్య, భవాని శంకరి, జిల్లా ఖజానాధికారి టి.కృష్ణ, ఎల్డిఎం డి.నీలాద్రి, కలెక్టరేట్ ఏఓ కె.కాశీ విశ్వేశ్వరరావు, పలువురు పోలీసు అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# నవరత్నాలు అందాలంటే జగనన్నను గెలిపించాలి:గుడాల గోపి



పాలకొల్లు (పోడూరు), మార్చి-04, ప్రభాతవార్త: నవరత్నాలు అందాలంటే మళ్లీ జగనన్ననే గెలిపించుకోవాలలి వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి గుడాల శ్రీ హరి గోపాలరావు (గోపీ) అన్నారు. సోమవారం హౌసింగ్ బోర్డు కాలనీ 24వ వార్డులో జగనన్నతో జనం-గోపన్నతో మనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు పరిష్కరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఎక్కడ ఏ సమస్య ఉన్న ఒక్క ఫోన్ కాల్ చేస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మెన్ ఎడ్ల తాతాజీ, పెదపాటి పెద్ది రాజు, జిల్లా జేసిఎస్ కన్వీనర్ ఖండవల్లి వాసు, అడ్వకేట్ కె.వి బాబు, ఏఎంసి చైర్మెన్ సాల నరసయ్య, ఎం.చంద్రకళ, కర్రా జయ సరిత తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిని పూర్తి చేయాలి : జెసి లావణ్య



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నూరు శాతం పూర్తిచేసి రెండు రోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమానికి ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలతో, హౌసింగ్ రిజిస్ట్రేషన్ మరియు ఆర్ఓఆర్ రీ సర్వే గ్రామాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జెసి లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని మండలాలు హౌసింగ్ రిజిస్ట్రేషన్ లో వెనుకబడి ఉన్నాయని వీటిని గుర్తించి సంబంధిత ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను నువ్వు శాతం పూర్తి చేసే లాగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సమస్యలు ఉంటే వాటిని అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పెండెన్సీ ఎక్కువగా కనబడుతుందని దీన్ని రెండు రోజుల్లో పూర్తి చేసి పంపించాలని ఆదేశించారు. అలాగే ఆర్ఓఆర్ ద్వారా గ్రామాల్లో చేపట్టిన భూ రీ సర్వే పెండెన్సీ ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ డి.పుష్పమణి, ఆర్డిఓ ఖాజావలి, డిఆర్డిఏ పిడి విజయరాజు, జడ్పీ సీఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్ నిర్వహణ తప్పనిసరి : జెసి లావణ్య

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని పరిశ్రమలలో అనుకోని ప్రమాద సమయంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు " మాక్ డ్రిల్ " నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం పరిశ్రమలలో "మాక్ డ్రిల్" నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు పరిశ్రమలలో జరిగిన ప్రమాదాల కారణంగా పరిశ్రమలోనే కాక పరిసర ప్రాంతాలలోని పలు ఆస్తి, ప్రాణనష్టాలు సంభవించాయన్నారు. మన జిల్లాలో అటువంటి పరిస్థితి ఎదురుకాకుండా విపత్కర పరిస్థితిలో సంబంధిత పరిశ్రమల సిబ్బంది విపత్తును ఎదుర్కొనేలా సిద్ధం చేయడానికి ఇటువంటి "మాక్ డ్రిల్స్" ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని పరిశ్రమలలో అనుకోని ప్రమాదాల సమయంలో సిబ్బందిని అప్రమత్తం చేయడం ద్వారా పెద్దఎత్తున ఆస్థి, ప్రాణ నష్టాల




జరగకుండా నివారించవచ్చన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని పెద్దతరహా పరిశ్రమలలో ముఖ్యంగా రసాయనిక పరిశ్రమలలో ప్రమాదాల సమయంలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు సిబ్బందికి అవగాహన కలిగించడం, అదే సమయంలో ప్రమాదం అనంతరం వివిధ శాఖలు ప్రమాద తీవ్రతను తగ్గించడం, క్షతగాత్రులకు చికిత్స, పరిసర ప్రాంతాల ప్రజలను తరలించడం, కాలుష్యాల నివారణ, తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకోవలసిన చర్యలపై కూడా "మాక్ డ్రిల్"లో తెలియజేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఉంగుటూరు మండలంలోని ప్రిజం జాన్సన్ టైల్స్ పరిశ్రమలో ఈ నెల 7వ తేదీ ఉదయం 8.30 ని.లకు "మాక్ డ్రిల్" నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అందరూ పాల్గొనాలని జేసీ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలను, పరికరాలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, రవాణా శాఖ ఉప కమీషనర్ ఎస్.శాంతకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ట, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ .శ్రీనివాసరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ త్రినాధరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆచంట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసా:ఎమ్మెల్యే చెరుకువాడ



పోడూరు, మార్చి-04, ప్రభాతవార్త: కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి, ఆచంట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. గుమ్మలూరులో సచివాలయం, వంతెన, శ్మశానవాటిక ప్రహరీ పోడూరు గ్రామాల్లో చించినాడ కాలువపై వంతెన, హెల్త్ క్లినిక్ సెంటర్, రహదారి, వాటర్ ప్లాంట్ ప్రారంభం, క్రైస్తవ దేవాలయానికి శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాధరాజు మాట్లాడుతూ దాదాపు ఐదేళ్ల పాలనలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేశానన్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా పోడూరు, గుమ్మలూరు వంతెనల పనులకు బిల్లు ఒక్క రూపాయి రాకపోయినా స్థానిక నాయకులు సహకారంతో నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మిగిలిన రహదారులు, డ్రైయిన్లు, సామాజిక భవనాలు ప్రాధాన్యత ప్రకారం పనులు చేపడతామన్నారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీటీసీలు పోతాబత్తుల లక్ష్మీ యశోద కృష్ణ, అంబటి సుధాకర్, వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ పిల్లి నాగన్న, సర్పంచ్ లు గొట్టుముక్కల సోనియా రమేష్, చెట్టిబత్తుల సువర్ణ రాజు, రాష్ట్ర సీడీ డెవలప్మెంట్ కార్పొరేషన్ పోతుమూడి రామచంద్రరావు,ఆచంట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు,పోడూరు సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు శివాజీ రాజు,వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజు దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయి బాబా, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో పారామిలటరీ ఫోర్స్ కవాతు ప్రదర్శన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నోటర్లు నిర్భయంగా యద్దేచ్ఛగా, ఫ్రీగా ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో ఓటును వేయాలని పోలవరం డీఎస్పీ సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జంగారెడ్డిగూడెంలో సోమవారం రాత్రి 90 మంది పారామిలటరీ సిబ్బంది కవాతు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి జంగారెడ్డిగూడెం డివిజన్‌ను పారామిలటరీ ఫోర్స్ కేటాయించారని తెలిపారు. ప్రజల్లో ఓటు హక్కును వినియోగించుకోవచ్చుననే నమ్మకం కలిగించడానికి ఈ డివిజన్‌కు పారామిలటరీ ఫోర్స్‌ను కేటాయించిందన్నారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఓటర్లను చైతన్యపర్చడానికి మీడియా సహకరించాలని డీఎస్పీ సురేష్‌కుమార్ రెడ్డి కోరారు. జంగారెడ్డిగూడెం ఎస్పీ రమేష్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# యువకులు సిద్ధార్థ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి





పెనుమంత్ర, మార్చి-04, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంత్రలో వైకాపా అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు సమన్వయకర్త, శాప్ చైర్మన్, వైకాపా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నర్సాపురం పార్లమెంట్ వైకాపా అభ్యర్థి గూడూరి ఉమాబాల, మండల పరిషత్ అధ్యక్షులు వాసురెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధార్థ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వ హించినందుకు సుధీర్ రెడ్డిని అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి సుధీర్ రెడ్డికి తినిపించారు. ఇంత పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలు నిర్వహించినందుకు ఎంపీపీ వాసు రెడ్డి సుధీర్ రెడ్డిని అభినందించారు. యువకులు సిద్ధార్థ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధార్థ రెడ్డి లాగా ఓర్పు, సహనం, పట్టుదల, కష్టపడే తత్వం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు. సిద్ధార్థ రెడ్డి భవిష్యత్తులో జగనన్న ఆశీస్సులతో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించాలన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడిపత్రి ప్రియాంక, ఎంపీటీసీ చింతపల్లి మంగాదేవి, భూపతి రాజు శ్రీనివాసరాజు, వైకాపా మండల కన్వీనర్ దేవేంద్రుడు, గరువు సర్పంచ్ నాగరాజు, మాముడూరు సొసైటీ ప్రెసిడెంట్ చంటి రాజు, కొవ్వూరు మోహన్ రెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, నల్లిమిల్లి రామిరెడ్డి , తమనంపూడి సాయి నారాయణ రెడ్డి, సత్తి చిరంజీవి రెడ్డి, జోగి గోపాలకృష్ణ, హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన, రెడ్డి యూత్ లైన్స్ రామాలయం యూత్, వైకాపా యూత్, సభ్యులను సుధీర్ రెడ్డి అభినందించారు.

# చర్చ్ నిర్మాణానికి మందపాటి కృష్ణమూర్తి లక్ష రూపాయలు విరాళం అభినందనీయం: ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల మార్చి 4(ప్రభాతవార్త) :చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని బొండాడ పెదపేట లూ ధరన్ చర్చి నిర్మాణానికి మందపాటి కృష్ణమూర్తి వారి తాతయ్య మందపాటి రామారావు జ్ఞాపకార్థం లక్ష రూపాయలు విరాళం ఎమ్మెల్యే మంతెన రామరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ శాశ్వతంగా గుర్తింపు ఉండే విధంగా చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన కృష్ణమూర్తి అభినందనీయులన్నారు. విరాళం అందజేసిన దాత మందపాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ తన



తాతయ్య మందపాటి రామారావు పేరు శాశ్వతంగా గుర్తుండాలని లక్ష రూపాయలు విరాళాన్ని అందజేయడం అయిందన్నారు.లక్ష రూపాయలు విరాళాన్ని సంఘ పెద్దలు చిలకపాటి జయేంద్ర రావు, రమేష్, ఆదాము మరి కొంతమంది సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ కన్వనర్ జుత్తుగ నాగరాజు, మాజీ జెడ్పిటిసి గేదెల జా న్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ అధ్యక్షులు తోట ఫణి బాబు, మందపాటి కృష్ణమూర్తి, గొర్ల లక్ష్మణ్, జి.ఫణీంద్ర, కందుల అరవింద్, కందుల రమేష్, రెడ్డిపల్లి జనార్ధన్, మందపాటి గోపాలం తదితరులు పాల్గొన్నారు.

# రెడీక్రాస్ అందించే అల్పాహారం సద్వినియోగం చేసుకోవాలి :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం మార్చి 4 ప్రభాతవార్త : స్పందన అర్జీదారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందిస్తున్న అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ కోరారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల అల్పాహారం, మజ్జిగను స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలకు చిరు ధాన్యాలతో చేసిన అల్పాహారం, మజ్జిగను అందజేయుట చాలా మంచి కార్యక్రమం అని, క్రమం తప్పకుండా ప్రతి సోమవారం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మెన్ డా.రామ భద్రి రాజుని, సిబ్బందిని జిల్లా కలెక్టరు అభినందించారు. జిల్లాలో సుదూర ప్రాంతాల నుంచి ప్రతి సోమవారం స్పందనకు వచ్చే ప్రజలకు అల్పాహారాన్ని కొన్ని నెలలుగా అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరుకు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు డా.రామబద్రిరాజు వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా చైర్మెన్ డా.శివరామ భద్రి రాజు, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, రణధీర్ వర్మ, కోఆర్డినేటర్లు మల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జ్ఞానరాజు, తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వ గుర్తింపు కార్డులను అందజేసిన జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ .... జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వం గుర్తింపు కార్డులను అధికారులకు జిల్లా కలెక్టరు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఏర్పడిన తరువాత వివిధ శాఖల అధ్వర్యములో రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగిందని, రాష్ట్ర గవర్నరు చేతులు మీదుగా బంగారు పతకం అందుకునుట అభినంద నీయం అన్నారు. భవిషత్ లో మరెన్నో బంగారు పథకాలు మన జిల్లాకు తీసుకురావలసిన భాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ విధముగా సభ్యత్వం, విరాళాలు ద్వారా రెడ్‌క్రాసు సేవలు జిల్లాలో విస్తరించటానికి సహాయ పడుతుందని, రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేద్దామని జిల్లా కలెక్టరు సమిత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్చి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు,గృహా నిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఇంచార్చి డియార్డీఏ పిడి యం.యస్.యస్. వేణుగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డా.రామభద్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# 50 లక్షల తో సీసీ రోడ్డు సీసీ డ్రైనేజ్ శంకుస్థాపన



కాళ్ల మార్చి 4, (ప్రభాతవార్త): గ్రామ అభివృద్ధికై ప్రభుత్వం కృషి చేస్తుందని ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పి.వి.ఎల్ .నరసింహారాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో గడపగడపకు మన ప్రభుత్వం పథకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం సుమారు 50లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్డు సీసీ డ్రైనేజ్ శంకుస్థాపన చేశారు. పెదపేట, చినపేట, కోట రామాలయం, గాంధీబజార్, గురువు, తూర్పుపేట, ప్రాంతాలలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 6 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతిరాజు వెంకట జగ్గరాజు, ఎంపీటీసీ చిన్నాపురం రాంబాబు, జెడ్.పి.టి.సి. పచ్చిగొల్ల సోమేశ్వరరావు, ఎంపీపీ శిరీష విశ్వనాధరాజు, వైసీపీ నాయకులు దాట్ల శ్రీనివాసరాజు, దాట్ల బాపిరాజు, మంతెన రవిరాజు,

# ఐపిఎల్‌కుముందే డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్



చెన్నై: ఐపిఎల్ 2024 మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుండగా చెన్నై సూపర్‌కింగ్స్‌కు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్ సీఎస్కేతోపాటు ఆర్సీబీ మధ్య జరుగుతుంది. మ్యాచ్‌కుముందే డిఫెండింగ్‌ఛాంపియన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టుస్టార్ ఓపెనర్, గత ఏడాది ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన డేవాన్ కాన్వే గాయం కారణంగా ఈసీజన్‌లో చాలా మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో డెవాన్ కాన్వే ఎడమచేతి బొటనవేలికి గాయం అయింది. అప్పటినుంచి ఆతడు మైదానంలోకనిపించలేదు. తొలిటెస్టుమ్యాచ్‌కు కూడా దూరం అయ్యాడు. తాజాగా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ఆతడికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. ఫలితంగా ఆసీస్ టెస్టు సిరీస్‌మొత్తానికి ఈ లెఫ్ట్ హ్యాండర్ దూరం అయ్యాడు. కొన్నిరోజుల్లో సర్జరీకి వెళుతున్నట్లు చెపుతున్నారు. సర్జరీ తర్వాత కనీసం ఎనిమిది వారాలపాటుమైదానానికి దూరంగా ఉండాలి. మార్చి, ఏప్రిల్‌లోజరిగే ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతడు దూరం అవుతాడని అంచనా. మేలో మాత్రమే తిరిగిజట్టులోచేరే అవకాశం ఉందని చెపుతున్నారు. మినీ వేలంలో 1.80 కోట్లకు దక్కించుకున్న రచిన్‌రవీంద్రనె ఓపెనర్‌గా పంపేందుకు నిర్ణయించింది. మరో ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్ ఉంటున్నందున రచన్‌రవీంద్రమరో ఓపెనర్‌గా ఉంటే లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సరిపోతుందని సిఎస్కేభావిస్తోంది.





## టి20 దాయాదుల పోరుకు
# భారీ టిక్కెట్‌ధరలు!

న్యూఢిల్లీ: పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌కోసం క్రికెట్‌ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంటుంది. టి20 ప్రపంచకప్ 2024లో జూన్9న న్యూయార్క్ వేదికగా దాయాదులపోరు జరుగుతుంది. కెప్టెన్ రోహిత్‌శర్మ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా ఇప్పటికే ప్రకటించారు. ఇరుజట్లమధ్య జరగనున్న పోరాటంచూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉంటారు. అయితే టికెట్లరేట్లు మాత్రం వారికి అందుబాటులో ఉండటం కష్టంగానే ఉంది. వందల్లో ఉండాల్సిన ధరలు కోట్లను దాటేయడం గమనార్హం. డైరెక్ట్‌సేల్ వెబ్‌సైట్లలో తక్కువధర ఉన్న టికెట్లరేట్లు రీసేల్‌కు వచ్చేసరికి లక్షల్లోకి చేరాయి. కనీసధర ఆరుడాలర్లనుంచి ఆరంభం అవుతుంది. ప్రీమియం ధరలు సుమారు 400 డాలర్లు అంటే 34 వేల వరకూ ఉంటుంది. ఫిబ్రవరి మూడోవారంనుంచి టికెట్లను అందుబాటులో ఉంచగా హాట్‌కేకుల్లో అమ్ముడయ్యాయి. అయితే రీసేల్‌చేసే కొన్ని వెబ్‌సైట్లలో టికెట్లధరలు దాదాపు 100 రెట్లు పెరగడం గమనార్హం. 400 డాలర్ల విలువైన టికెట్ సదరు రీసెల్ వెబ్‌సైట్లలో 40 వేల డాలర్లకు చేరింది. ఇక ప్లాట్‌ఫామ్ ఫీజు ఇతరరుసుములతోకలిపి అది 50వేల డాలర్లకుపైమాటే. అంటే మన రూపాయల్లో సుమారు 42 లక్షలు, సెకండరీ మార్కెట్‌లో ఎన్బీఈయే ఫైనల్స్ చూసేందుకు సీట్ అత్యధిక ధర 24 వేల డాలర్లుకాగా ఇపుడు భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు రెట్టింపు సొమ్మును వెచ్చించాలి.
మరొక ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సీట్ ఏకంగా 1.40 కోట్లనుంచి 1.85 కోట్లకు పోయింది. సుమారు 1.75 లక్షల డాలర్లు వెచ్చిస్తేకానీ దాయాదుల పోరుకు ప్రీమియం బెర్త్ దక్కదు.

# సెంచరీలు, హాఫ్ సెంచరీలు వేస్ట్!
## ముంబయి ఇండియన్స్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్యా




ముంబయి: సెంచరీలు, అర్ధసెంచరీలు చేయడం టైమ్‌వేస్ట్ వ్యవహారమని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలోసెంచరీలు, అర్ధసెంచరీలు కేవలం అంకెలు మాత్రమేనన్నాడు. వాటికి పెద్దగా వాల్యూ ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. చీలమండ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌కోసం క్యాష్‌ట్రేడ్ డీలింగ్‌ద్వారా గుజరాత్‌టైటాన్స్‌నుంచి ముంబయి ఇండియన్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన పాండ్యా జట్టు సారథ్య బాధ్యతలుకూడా తీసుకున్నాడు. తాజాగా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న పాండ్యా అనేక అంశాలు వెల్లడించాడు. సెంచరీలు, హాఫ్‌సెంచరీలకంటే జట్టుకోసం చేసిన పరుగులకే తాను ఎక్కువప్రాధాన్యత ఇస్తానన్నాడు. పది హాఫ్‌సెంచరీ ఇన్నింగ్స్‌లో బాగానచ్చేది ఏది అని వచ్చినప్రశ్నకు బదులిస్తూ ఈ పది ఇన్నింగ్స్‌లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చుదన్నాడు. అయితే పాండ్యా కోహ్లీ, రోహిత్‌లను తక్కువచేసే క్రమంలోనే ఈ వ్యాఖ్యలుచేసి ఉంటాడన్న పోస్టులు నెట్టింట వెల్లువెత్తుతున్నాయి. 2015 అద్భుతమైన ఏడాది అని అన్నాడు. ఐపిఎల్‌లో 2015 నాకు ఎంతోప్రత్యేకమని, అక్కడితోనే తాను అంతర్జాతీయ ఆటగాడిగా మారానని అన్నాడు. ఆసీజనంతా ముంబయి విజయాల్లో నావంతు పాత్ర పోషించానన్నాడు. ఆసీజన్‌లో రెండు మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్నానన్నాడు.




## సన్‌రైజర్స్ కొత్తకెప్టెన్
# ప్యాట్ కమ్మిన్స్

ముంబయి: అందరూ ఊహించుకున్నట్లే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ మార్పుజరిగింది. కొత్తకెప్టెన్‌గా వన్డేప్రపంచకప్ 2023 విన్నింగ్ కెప్టెన్ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్ కమిన్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ 2024 మరో 16 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి ఈ టోర్నీకి శ్రీకారం చుడుతున్నారు. కొన్ని జట్లు తమ కోచింగ్ బృందంలోని సభ్యులను మారుస్తూ సీజన్‌కు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే చాలా జట్లు ఈప్రక్రియను పూర్తిచేసాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సైతం తమ కెప్టెన్‌ను మారుస్తూనిర్ణయం తీసుకుంది. ఎయిడెన్‌మార్క్‌రమ్‌ను కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించింది. గతసీజన్‌లో ఎయిడెన్ సారథ్యంలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ పేలవప్రదర్శనచూపింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో నాలుగింటమాత్రమే గెలిచింది. పదిమ్యాచ్‌ల్లో ఓడి పాయింట్లపట్టికలో అట్టడుగున నిలిచింది. దీనితోప్రక్షాళనచేయాలనిభావించిన ఎస్సార్‌హెచ్‌కోచ్‌గా డానియల్ వెటోరిని తీసుకుంది. మినీవేలంలో ఆసీస్‌సారథి ప్యాట్‌కమిన్స్‌ను 20.50 కోట్లు వెచ్చించి కొనుగోలుచేసి సీనియారిటీ దృష్ట్యా ఆతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

## మాజీ కోచ్ తుషార్ అరోథే ఇంటిపై
# ఎస్ఒటి పోలీసుల దాడులు

న్యూఢిల్లీ: భారత మహిళల క్రికెట్‌టీమ్ మాజీకోచ్ తుషార్‌అరోథే చిక్కుల్లో పడ్డాడు. వదోధర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు ప్రతాప్‌గంజ్‌లోని తుషార్ అరోథే ఇంటిపై దాడులుచేసి కోటిరూపాయలు స్వాధీనంచేసుకున్నారు. ఆతని సన్నిహితులవద్ద మరో 38 లక్షలు సీజ్‌చేసారు. చట్టవిరుద్ధమైన పనులుచేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ ఇంటిపై దాడిచేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నాయి. తాజా దాడుల్లో అరేథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది.
అంతేకాకుండా తుషార్ సన్నిహితులు విక్రాంత్‌రైపత్వార్, అమిత్ ఝునిత్‌లవద్ద ఎస్ఒటి పోలీసులు 38 లక్షలు స్వాధీనంచేసుకున్నారు. తుషార్‌పై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదని 2019లో కూడా ఐపిఎల్ బెట్టింగ్ రాకెట్‌లో తొలిసారి అరెస్టు అయ్యాడని, ఆతనితోపాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. బెయిల్ వచ్చినా తుషార్ అరోథే కోచింగ్ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడేలాచేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌చేరిన భారత్‌జట్టుకు అరోథే కోచ్‌గాపనిచేసాడు. 2018లో బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని దర్యాప్తులో తేలింది.

# గల్లీ బుడ్డోళ్లతో పంత్ గోళీలాట..!



బెంగళూరు: టీమిండియా యువికెట్ కీపర్ క్రికెటర్ రిషబ్‌పంత్ 2024కు సిద్ధం అవుతున్నాడు. 14నెలలుగా ఆటకు దూరం అయిన పంత్ ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కొత్తసీజన్‌కు సిద్ధం అవుతున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్‌గంగూలీ వెల్లడించారు. బెంగళూరు ఎన్సీఎలో పంత్ శిక్షణ పొందుతున్నాడు. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని ఎన్సీఎ సర్టిఫికేట్ ఇస్తేనే పంత్ ఐపిఎల్‌లో ఆడతాడు. మార్చి 5న ఇందుకు సంబంధించి సర్టిఫికేట్ వస్తుందని భావిస్తున్నాడు. ఈలోపు రెస్ట్ టైమ్‌లో పంత్ గల్లీ పిల్లలతో గోళీలు ఆడుతూ కనిపించాడు. ఎవరూ గుర్తించకుండా ముఖానికి కర్చీఫ్ తలకు క్యాప్‌పెట్టుకుని మరీ పంత్‌ఈ ఆటను ఆడాడు. స్థానిక పిల్లలతోకలిసి కింద కూర్చుంటూ గోళీలాట ఆడాడు. ప్రస్తుతం పంత్ గోళీలు ఆడిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తున్న పంత్ అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు హోరెత్తించారు.

# వాణిజ్యం

# పేటిఎంపై కొత్త నివేదిక..

న్యూఢిల్లీ, మార్చి 4: పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు విధించిన తర్వాత తీవ్ర ఒడుదుడుకులతో సతమతం అవుతోంది. అప్పటి నుంచి చోటు చేసుకుంటున్న పరిణామాలు కంపెనీకి ఇబ్బందిగా మారాయి. తాజాగా మార్కెట్లో నెలకొన్న భయాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. నియంత్రణ ఆందోళనల మధ్య పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు మరింత పడిపోయాయి. దీనికి తోడు తన పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు రద్దు చేయవచ్చనే మీడియా నివేదికలు కూడా బయటకు వచ్చాయి. దీంతో సోమవారం ఉదయం దాదాపు 3శాతం వరకు స్టాక్ ధరలు క్షీణించాయి. కాగా మధ్యాహ్నం సమయానికి కొంతమేర కోలుకున్నాయి. అంతకుముందు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిబంధనలను ఉల్లంఘించినందుకు పిపిబిఎల్‌పై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ 5.49 కోట్ల మేర జరిమానా విధించింది. కాగా ఇప్పుడు పేటిఎం పేమెంట్స్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఆర్‌బిఐ ఒక నిర్వాహకుడిని నియమించవచ్చని రిపోర్టు పేర్కొంది. 'ఇది చట్ట విరుద్ధ కార్యకలాపాల నుంచి వచ్చిన డబ్బు. అంటే నేరాల ద్వారా వచ్చిన డబ్బును పలు సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకుతో నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించాయి' అని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ వివాదం నేపథ్యంలో పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, పేమెంట్స్ బ్యాంకు బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.





# జిడిపి వృద్ధి రేటింగ్ పెంచిన మూడీస్

న్యూఢిల్లీ, మార్చి 4: భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దాని కన్నా బలంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల ప్రభావమూ క్రమంగా క్షీణిస్తున్నట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జిడిపిలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఇయర్ చివరి మూడు నెలల్లో 8.4శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత యేడాది మొత్తం వృద్ధిరేటు 7.7శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవడం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జి20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జిడిపి వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది. సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధిలోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జిఎస్‌టి వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవడం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియ చేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్‌సహా వివిధ దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయవాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.




# యేడాది గరిష్టానికి అదానీ పోర్ట్స్

ముంబై, మార్చి 4: గత యేడాది జనవరిలో భారీ షాక్ నుంచి కోలుకున్న అదానీ గ్రూప్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. చాలా అదానీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు ఊహించని రాబడిని అందిస్తూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్లు సోమవారం జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. సోమవారం బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు 1,345 వద్ద ప్రారంభమయ్యాయి. కానీ కొంత కాలం తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.1,356.50కి చేరుకోవడంలో విజయం సాధించాయి. అదానీ పోర్ట్స్ షేర్ల ధరలు పెరగడం వెనుక కారణం ఒక నివేదిక ఉంది. ఫిబ్రవరి నెలలో వార్షిక ప్రాతిపదికన కార్గో పరిణామంలో యేడాది ప్రాతిపదికన 33శాతం పెరుగుదల నమోదైందని అదానీ పోర్ట్స్ నివేదించింది. ఫిబ్రవరిలో మొత్తంగా




35.4 ఎంఎంటి కార్గో నిర్వహించినట్లు కంపెనీ నివేదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల వరకు కంపెనీ 383 ఎంఎంటి కార్గోను తన పోర్టుల్లో హ్యాండిల్ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది 400 మిలియన్ మెట్రిక్ టన్నులను అధిగమిస్తుందని కంపెనీ భావిస్తోంది. బ్రోకరేజ్‌సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అదానీపోర్ట్స్ షేర్లపై బుల్లిష్‌గా ఉంది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు రూ.1,410 స్థాయికి చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. గత 6 నెలల్లో కంపెనీ షేర్ల ధర పెరిగింది. ఈ కాలంలో పొజిషనల్ ఇన్వెస్టర్లు 70శాతం లాభపడ్డారు. గత యేడాది కాలంలో అదానీ పోర్ట్స్ షేర్ ధరలు 94శాతం పెరిగాయి.




# ఆర్‌కె స్వామి ఐపిఒ షురూ..

ముంబై, మార్చి 4: ఇంటిగ్రేడెట్ మార్కెటింగ్ సర్వీసెస్ సంస్థ ఆర్‌కె స్వామి లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్చి 6 వరకు షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ కొనసాగుతోంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.270-288గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.423.56 కోట్లు సమీకరించనుంది. రూ.173 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. రూ.250.56 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,400తో 50 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో డిజిటల్ విడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో, కొత్త కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, కంప్యూటర్ ఆధారిత టెలిఫోనిక్ ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌కె స్వామి లిమిటెడ్ తెలిపింది. మిగతా వాటిని సాధారణ కార్పొరేట్ అవసరాలు, ఐటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పింది. ఆర్‌కె స్వామి లిమిటెడ్ క్రియేటివ్ మీడియా, డేటా అనలిటిక్స్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలను అందిస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ క్లయింట్లకు దాదాపు 818 ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. 2.37 మిలియన్ల ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రుసుము వసూలు చేస్తే యుపిఐ వినియోగం 73% డౌన్

న్యూఢిల్లీ, మార్చి 4: గత కొన్నేళ్లలో దేశంలో టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతోందో అదే స్థాయిలో అత్యంతవేగంగా యుపిఐ వాడకం కూడా వృద్ధి చెందుతోంది. గత నెలలోనూ దేశీయంగా 1200కోట్ల యుపిఐ లావాదేవీల మార్కు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ రీసెర్చ్ సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఒసర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఇప్పటికిప్పుడు యుపిఐ లావాదేవీలకు ఫీజు వసూలు చేస్తే 73శాతం మంది దాన్ని ఉపయోగించడాన్ని ఆపేస్తామని చెప్పారు. ప్రస్తుతం చాలావరకు లావాదేవీలు యుపిఐ ద్వారానే జరుగుతున్నాయి. కూరగాయల దగ్గరి నుంచి హోటల్ బిల్లువరకు దేశంలోని యుపిఐ లావాదేవీలకుఎలాంటి రుసుము లేకపోవడం. ఒకవేళదీన్ని ప్రవేశపెడితే చాలా మంది యుపిఐని తగ్గిస్తామని, లేదా వాడడం మానేస్తామని చెబుతున్నారు. దేశంలోని 364 జిల్లాలకు చెందిన 34 వేల మంది నుంచి సేకరించిన సమాచారంలో 67శాతం మంది పురుషులు, 33శాతం మంది మహిళలు ఉన్నారు. 23 శాతం మంది వినియోగదారులు యుపిఐ లావాదేవీలకు రుసుము భరించడానికి సిద్ధంగాఉన్నారు. 73శాతంమంది రుసుము విధిస్తే ఉపయోగించమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి ఇద్దరు యుపిఐ వినియోగదారుల్లో ఒకరు నెలకు 10కిపైగా లావాదేవీలు చేస్తున్నారు.




# స్టాక్ సూచీలకు ఆయిల్ అండ్ గ్యాస్ సూచి మద్దతు

## భారీగా పెరిగిన బ్యాంకింగ్, రిలయన్స్ షేర్లు

ముంబై, మార్చి 4: దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి పరిమిత లాభాలతోనే ట్రేడింగ్ ముగించాయి. వారం ప్రారంభంలోనే స్టాక్ దిగ్గజాలు రిలయన్స్, ఐసిఐసిఐబ్యాంకు, ఎన్టీపీసీలు భారీగా లాభపడ్డాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచి 27.20 పాయింట్లు ఎగువన అంటే 22,405.60 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 66.14 పాయింట్లు లాభపడి 73,872.29 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. స్టాక్స్‌లో నిఫ్టీ రికార్డు గరిష్టాన్ని తాకింది. 22.440.90 పాయింట్లకు చేరితే సెన్సెక్స్ జీవితకాల గరిష్టం అంటే 73,990.13 పాయింట్ల వద్దకు సైతం చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్టీపీసీ, ఐసిఐసిఐబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్ప్, యాక్సిస్‌బ్యాంకులు భారీస్థాయిలో లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసి, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యూస్టీల్ వంటివి సూచీల్లో గరిష్ట లాభాలు తెచ్చుకున్నాయి. ఎన్ఎస్ఇలో ఆరు రంగాలు భారీగా లాభపడితే ఆరు రంగాలు క్షీణించాయి. నిఫ్టీలోని ఆయిల్ అండ్ గ్యాస్ రంగం అత్యుత్తమ పనితీరు చూపించింది. నిఫ్టీలో మీడియా రంగం అధ్వాన్నంగా కొనసాగింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.16శాతం గరిష్టానికి చేరితే స్మాల్‌క్యాప్ సూచి 0.78శాతం దిగువన ముగిసింది. బిఎస్ఇలో పదిరంగాలు క్షీణించి మరో పదిరంగాలు ఎగువన ట్రేడింగ్ ముగించాయి. బిఎస్ఇలో ఆయిల్ అండ్ గ్యాస్ భారీగా హైజంప్‌చేసింది. మొత్తంగా చూస్తే 2525 కంపెనీల స్టాక్స్ క్షీణించాయి. 1429 కంపెనీలు స్టాక్స్ లాభపడ్డాయి. మరో 131 స్టాక్స్ స్థిరంగా ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ప్రపంచ మార్కెట్ల ధోరణులు కూడా నీరసించడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై చూపించింది. ఎంపికచేసిన స్టాక్స్‌ను విత్‌డ్రాచేసుకోడానికే ఇన్వెస్టర్లు ఆసక్తినచూపించారు. ఎఫ్ఎంసిజి మరికొన్ని రంగాలు ఇందుకు కీలకం




అయ్యాయి. వచ్చే వారం ఫెడ్ రిజర్వు పాలసీ నిర్ణయాలు, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు పాలసీ నిర్ణయాలు వెల్లడి కానున్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.